యథా ప్రదీప్తం జ్వలనం పతంగా
విశంతి నాశాయ సమృద్ధవేగాః ।
తథైవ నాశాయ విశంతి లోకాః
తవాపి వక్త్రాణి సమృద్ధవేగాః ॥ 29 ॥

లేలిహ్యసే గ్రసమానః సమంతాత్
లోకాన్ సమగ్రాన్వదనైర్జ్వలద్భిః ।
తేజోభిరాపూర్య జగత్సమగ్రం
భాసస్తవోగ్రాః ప్రతపంతి విష్ణో ॥ 30 ॥

ఆఖ్యాహి మే కో భవానుగ్రరూపో
నమోఽస్తు తే దేవవర ప్రసీద ।
విజ్ఞాతుమిచ్ఛామి భవంతమాద్యం
న హి ప్రజానామి తవ ప్రవృత్తిమ్ ॥ 31 ॥

శ్రీభగవానువాచ

కాలోఽస్మి లోకక్షయకృత్ ప్రవృద్ధో
లోకాన్ సమాహర్తుమిహ ప్రవృత్తః ।
ఋతేఽపి త్వాం న భవిష్యంతి సర్వే
యేఽవస్థితాః ప్రత్యనీకేషు యోధాః ॥ 32 ॥

తస్మాత్ త్వముత్తిష్ఠ యశో లభస్వ
జిత్వా శత్రూన్ భుంక్ష్వ రాజ్యం సమృద్ధమ్ ।
మయైవైతే నిహతాః పూర్వమేవ
నిమిత్తమాత్రం భవ సవ్యసాచిన్ ॥ 33 ॥

ద్రోణం చ భీష్మం చ జయద్రథం చ
కర్ణం తథాన్యానపి యోధవీరాన్ ।
మయా హతాంస్త్వం జహి మా వ్యథిష్ఠా
యుధ్యస్వ జేతాసి రణే సపత్నాన్ ॥ 34 ॥

సంజయ ఉవాచ

ఏతచ్ఛ్రుత్వా వచనం కేశవస్య కృతాంజలిర్వేపమానః కిరీటీ।
నమస్కృత్వా భూయ ఏవాహ కృష్ణం సగద్గదం భీతభీతః ప్రణమ్య॥ 35 ॥

అర్జున ఉవాచ

స్థానే హృషీకేశ తవ ప్రకీర్త్యా జగత్ప్రహృష్యత్యనురజ్యతే చ ।
రక్షాంసి భీతాని దిశో ద్రవన్తి సర్వే నమస్యన్తి చ సిద్ధసంఘాః ॥ 36 ॥

కస్మాచ్చ తే న నమేరన్ మహాత్మన్
గరీయసే బ్రహ్మణోఽప్యాదికర్త్రే ।
అనంత దేవేశ జగన్నివాస
త్వమక్షరం సదసత్తత్పరం యత్ ॥ 37 ॥

త్వమాదిదేవః పురుషః పురాణః
త్వమస్య విశ్వస్య పరం నిధానమ్ ।
వేత్తాసి వేద్యం చ పరం చ ధామ
త్వయా తతం విశ్వమనంతరూప ॥ 38 ॥

వాయుర్యమోఽగ్నిర్వరుణః శశాంకః
ప్రజాపతిస్త్వం ప్రపితామహశ్చ ।
నమో నమస్తేఽస్తు సహస్రకృత్వః
పునశ్చ భూయోఽపి నమో నమస్తే ॥ 39 ॥

నమః పురస్తాదథ పృష్ఠతస్తే
నమోఽస్తు తే సర్వత ఏవ సర్వ ।
అనంతవీర్యామితవిక్రమస్త్వం
సర్వం సమాప్నోషి తతోఽసి సర్వః ॥ 40 ॥

సఖేతి మత్వా ప్రసభం యదుక్తం
హే కృష్ణ! హే యాదవ! హే సఖేతి ।
అజానతా మహిమానం తవేదం
మయా ప్రమాదాత్ ప్రణయేన వాపి ॥ 41 ॥

యచ్చావహాసార్థమసత్కృతోఽసి
విహారశయ్యాసనభోజనేషు ।
ఏకోఽథ వాప్యచ్యుత తత్సమక్షం
తత్ క్షామయే త్వామహమప్రమేయమ్ ॥ 42 ॥

పితాఽసి లోకస్య చరాచరస్య
త్వమస్య పూజ్యశ్చ గురుర్గరీయాన్ ।
న త్వత్సమోఽస్త్యభ్యధికః కుతోఽన్యో
లోకత్రయేఽప్యప్రతిమప్రభావ ॥ 43 ॥

తస్మాత్ ప్రణమ్య ప్రణిధాయ కాయం
ప్రసాదయే త్వామహమీశమీడ్యమ్ ।
పితేవ పుత్రస్య సఖేవ సఖ్యుః
ప్రియః ప్రియాయార్హసి దేవ సోఢుమ్ ॥ 44 ॥

అదృష్టపూర్వం హృషితోఽస్మి దృష్ట్వా
భయేన చ ప్రవ్యథితం మనో మే ।
తదేవ మే దర్శయ దేవరూపం
ప్రసీద దేవేశ జగన్నివాస ॥ 45 ॥

కిరీటినం గదినం చక్రహస్తమ్
ఇచ్ఛామి త్వాం ద్రష్టుమహం తథైవ ।
తేనైవ రూపేణ చతుర్భుజేన
సహస్రబాహో! భవ విశ్వమూర్తే! ॥ 46 ॥

శ్రీ భగవానువాచ

మయా ప్రసన్నేన తవార్జునేదం
రూపం పరం దర్శితమాత్మయోగాత్ ।
తేజోమయం విశ్వమనంతమాద్యం
యన్మే త్వదన్యేన న దృష్టపూర్వమ్ ॥ 47 ॥

న వేదయజ్ఞాధ్యయనైర్న దానైః
న చ క్రియాభిర్న తపోభిరుగ్రైః ।
ఏవంరూపః శక్య అహం నృలోకే
ద్రష్టుం త్వదన్యేన కురుప్రవీర ॥ 48 ॥

మా తే వ్యథా మా చ విమూఢభావో
దృష్ట్వా రూపం ఘోరమీదృఙ్మమేదమ్ ।
వ్యపేతభీః ప్రీతమనాః పునస్త్వం
తదేవ మే రూపమిదం ప్రపశ్య ॥ 49 ॥

సంజయ ఉవాచ

ఇత్యర్జునం వాసుదేవస్తథోక్త్వా
స్వకం రూపం దర్శయామాస భూయః ।
ఆశ్వాసయామాస చ భీతమేనం
భూత్వా పునః సౌమ్యవపుర్మహాత్మా ॥ 50 ॥

అర్జున ఉవాచ

దృష్ట్వేదం మానుషం రూపం తవ సౌమ్యం జనార్దన ।
ఇదానీమస్మి సంవృత్తస్సచేతాః ప్రకృతిం గతః ॥ 51 ॥

శ్రీ భగవానువాచ

సుదుర్దర్శమిదం రూపం దృష్టవానసి యన్మమ ।
దేవా అప్యస్య రూపస్య నిత్యం దర్శనకాంక్షిణః ॥ 52 ॥

నాహం వేదైర్న తపసా న దానేన న చేజ్యయా ।
శక్య ఏవంవిధో ద్రష్టుం దృష్టవానసి మాం యథా ॥ 53 ॥

భక్త్యా త్వనన్యయా శక్య అహమేవంవిధోఽర్జున ।
జ్ఞాతుం ద్రష్టుం చ తత్త్వేన ప్రవేష్టుం చ పరంతప ॥ 54 ॥

మత్కర్మకృన్మత్పరమో మద్భక్తస్సంగవర్జితః ।
నిర్వైరస్సర్వభూతేషు యస్స మామేతి పాండవ ॥ 55 ॥

ఓం తత్సదితి శ్రీమద్భగవద్గీతాసూపనిషత్సు
బ్రహ్మవిద్యాయాం యోగశాస్త్రే శ్రీకృష్ణార్జునసంవాదే
విశ్వరూపదర్శనయోగో నామ ఏకాదశోఽధ్యాయః ॥౧౧॥

* * *

॥ ఓం శ్రీ పరమాత్మనే నమః ॥

# శ్రీమద్భగవద్గీత-ద్వాదశాధ్యాయ మాహాత్మ్యము

పార్వతీ! దక్షిణదేశంలో కొల్హాపురము అనే నగరం ఉంది. అక్కడ నివసించే వారికి అన్నీ సుఖాలే. అక్కడ సిద్ధులు, మహాత్ములు కూడ నివాసముంటారు. మోక్ష సిద్ధి ప్రదమయిన క్షేత్రమది. అక్కడ పరాశక్తిమైన భగవతి లక్ష్మీదేవి యొక్క పీఠం కూడ ఉన్నది. దేవతలందరు ఆ క్షేత్రాన్ని సేవిస్తూ ఉంటారు. పురాణ ప్రసిద్ధమయిన ఆ క్షేత్రం భోగాన్ని మోక్షాన్ని కూడ ప్రసాదిస్తుంది. అక్కడ అనేక తీర్థాలు శివలింగాలు కూడ ఉన్నాయి. రుద్రగయ కూడ అక్కడే ఉన్నది. ఆ కొల్హాపురీ నగరం చాల విఖ్యాతమయినది. ఒకానొకరోజున ఒక ఉత్తమయువకుడా పట్టణానికి వచ్చాడు. అతడొక దేశపు రాజకుమారుడు. గౌరవర్ణం గల శరీరం, సుందర నేత్రాలు, శంఖం వంటి కంఠం, మోటయిన భుజద్వయం, విశాల వక్షస్థలం కలిగియున్నాడాయువకుడు. నగరంలో ప్రవేశించగానే అన్ని విశేషాలు సందర్శిస్తూ దేవేశ్వరియైన మహాలక్ష్మిని సందర్శించాలనే ఉత్కంఠతో మణికంఠ తీర్థంలో స్నానమాడి, పితరులకు తర్పణం చేసి మహా మాయాదేవి యైన మహాలక్ష్మిని దర్శించుకొని, నమస్కరించి, భక్తిపూర్వకంగా ఇలా స్తోత్రం చేయసాగాడు-

"జగన్మాతా! నీకు నమస్కారములు. నీ హృదయం అపార దయాసాగరం. నీవు సమస్త వాంఛలను నెరవేరుస్తావు. నీ కటాక్ష మాత్రముననే ఈ ప్రపంచం యొక్క సృష్టిస్థితి సంహారాలు జరుగుచున్నవి. నీ శక్తి యొక్క సహాయం వల్లనే పరమేష్ఠి ఈ జగత్తును సృష్టిస్తున్నాడు. అచ్యుతుడా జగత్తును పోషిస్తున్నాడు. రుద్రుడు చివరకు విశ్వసంహారం చేస్తున్నాడు. అట్టి సృష్టిస్థితిలయ సంపన్నమైన పరాశక్తి భగవతిని నేను భజిస్తున్నాను. కమలా! యోగిజనులు నీ పాదపద్మాలను స్మరించుకొంటారు. కమలాలయా! నీవు నీ స్వాభావిక

శక్తి వల్లనే మా సమస్త ఇంద్రియాలకు సంబంధించిన విషయాలను తెలిసికొనగలుగుతున్నాము. ఇచ్ఛాశక్తి జ్ఞానశక్తి క్రియాశక్తి కూడ నీవే. నీవు పరమ విజ్ఞాన రూపిణివి. నీ స్వరూపం నిర్మలము, నిత్యము, నిరాకారము, నిరంజనము, అనంతము, నిరాటంకము, నిరాలంబము, నిరామయము కూడ. దేవి! నీ మహిమలు వర్ణించుట ఎవరితరము? షట్చక్రాలను భేదించుకొని, అంతఃకరణం లోని 12 స్థానాల్లో నీవు విహరిస్తూ ఉంటావు. అనాహతము, ధ్వని, బిందు, నాదము, కళ ఇవన్నీ నీ రూపాలే. అట్టి నీకు నమస్కరిస్తున్నాను. అమ్మా! నీ ముఖ చంద్రుని ద్వారా అమృత కాంతి పుంజాన్ని ప్రసరింప చేస్తున్నావు. పరాపశ్యంతి మధ్యమ వైఖరి అనే నాలుగు వాక్కులు కూడ నీవే. తల్లీ! నీకు నమస్కారము. దేవి! నీవు జగద్రక్షణకై అనేక రూపాలు ధరిస్తున్నావు. అంబికా! బ్రాహ్మి వైష్ణవి మహేశ్వరి శక్తివి కూడ నీవే. వారాహి, మహాలక్ష్మి నారసింహి, ఐంద్రి, కౌమారి, చండిక, లక్ష్మి, జగన్మాత, సరస్వతి, చంద్రకళ, రోహిణి - ఈ అవతారాలన్నీ నీవే. పరమేశ్వరి! నీవు భక్తుల మనోరథాలను నెరవేర్చడంలో కల్పతరువు వంటి దానివి నాపై ప్రసన్నతను ప్రసాదింపుము."

ఈ విధంగా స్తుతించిన రాజకుమారుని పట్ల ప్రసన్నురాలై లక్ష్మీదేవి నిజస్వరూపంతో అతనికి దర్శనమిచ్చి "రాజకుమారా! నీ యెడల నేను ప్రసన్నతను పొందాను. ఏదైన ఉత్తమవరం కోరుకొనుము" అని పలికింది. అంతట రాజకుమారుడు "అమ్మా! నా తండ్రి బృహద్రథ మహారాజు, ఆయన గొప్ప యజ్ఞాన్ని చేస్తున్నారు. కాని దైవయోగం చేత మధ్యలోనే రోగగ్రస్తులై పరమపదించారు. ఇంతలో యూపదారువుకు కట్టబడిన యజ్ఞాశ్వాన్ని ఎవరో దొంగిలించారు. దానిని అన్వేషిస్తూ, తిరుగుతూ, నేనిక్కడికి వచ్చాను. దానికోసం అనేక ప్రాంతాలు వెదకాను. ఎంతోమంది సేవకులను నలుమూలలకు పంపాను. కాని వారెవ్వరూ దానిజాడ తెలుసుకొనలేక వట్టి చేతులతో తిరిగి వచ్చారు. అప్పుడు నేను ఋత్విజులనడిగాను. వారు నన్నిక్కడికి పంపి నీ శరణు వేడమన్నారు.

అమ్మా! నీకు నాపై దయకలిగితే మా యజ్ఞాశ్వం తిరిగి వచ్చేలా ఆశీర్వదించు. దానివల్ల యజ్ఞపరిసమాప్తి జరుగుతుంది. అప్పుడు నేను నిజంగా పితృఋణం తీర్చుకొన్న వాడినవుతాను. శరణాగతపరిత్రాణ పరాయణవు, జగజ్జనని అయిన లక్ష్మీ మాతా! మా యజ్ఞం పరిసమాప్తి అయ్యే ఉపాయాన్ని అనుగ్రహించు" అని వేడుకొన్నాడు.

అంతట లక్ష్మీదేవి వానిని ప్రసన్నంగా చూస్తూ "రాజకుమారా! నా మందిరద్వారం దగ్గిర ఒక బ్రాహ్మణుడుంటాడు. ప్రజలంతా ఆయనను "సిద్ధ సమాధి" అని పిలుస్తారు. నా ఆజ్ఞవల్ల ఆయన నీ పని పూర్తి చేయగలడు." అని చెప్పింది.

లక్ష్మీదేవి చెప్పిన ప్రకారం రాజకుమారుడు సిద్ధ సమాధిని ఆశ్రయించాడు. ఆయనకు పాదాభివందనం చేసి, చేతులు జోడించి మౌనంగా నిలబడ్డాడు. ఆయన గ్రహించి "నిన్ను అమ్మ ఇక్కడకు పంపింది. మంచిది. నీ కోరిక నెరవేరుతుంది." అని మంత్రవేత్తయైన సిద్ధ సమాధి దేవతలనందరిని అక్కడికి పిలిపించాడు. ఆ దేవతలంతా చేతులు కట్టుకొని ఆయన యెదుట భయకంపితులై వరుసలో నిలబడ్డారు. 'ఓ దేవతలారా! చూడండి. ఈ రాజకుమారుని యజ్ఞాన్ని రాత్రివేళ దేవేంద్రుడు దొంగిలించి వేరొకచోట ఉంచాడు. వెంటనే వెళ్ళి, వెదకి, తీసికొని వచ్చి అప్పగించండి. వెళ్ళండి.' అని ఆజ్ఞాపించాడు.

కొంతసేపటికి వారు యాగాశ్వాన్ని తెచ్చారు. ఆయన వద్ద సెలవు తీసుకొని వెళ్ళిపోయారు. దేవతలు ఆయన వద్ద నిలబడిన తీరు, ఆయన చెప్పిన పనిని వెంటనే శ్రద్ధతో ఆచరించిన తీరు చూచి రాజకుమారునకు ఆశ్చర్యం కలిగింది. మరింత భక్తితో ఆయన పాదాలమీద వ్రాలి, "మహర్షీ! మీ సామర్థ్యం నాకు ఆశ్చర్యంగా ఉంది. మీరు మాత్రమే ఇటువంటి పనిని సాధించ గలరు. అన్యుల వల్లకాదు. బ్రహ్మజ్ఞ! నా ప్రార్థనను మన్నించండి. తండ్రిగారు యజ్ఞం చేస్తూ దైవయోగం వల్ల మృతిచెందారు. అయితే, ఆయన భౌతిక శరీరాన్ని

కాచిచల్లార్చిన పరిశుద్ధమయిన నూనెలో ఉంచాము. సాధుపుంగవ! తాము ఆయనను తిరిగి బ్రతికించండి. ఆయనే యజ్ఞాన్ని పూర్తి చేస్తారు" అని ప్రాధేయపడ్డాడు. ఇది విని సిద్ధ సమాధి కొంచెం మందహాసం చేసి, 'సరే, నడు. యజ్ఞమండపం ఎక్కడున్నదో, నీ తండ్రి మృతదేహం ఎక్కడున్నదో చూపించు' అని రాజకుమారునితోపాటు వెళ్ళి, యజ్ఞ వాటికను చూచి, చనిపోయిన రాజును చూచి, అభిమంత్రిత జలాన్ని ఆయన శిరస్సుపై చల్లాడు. రాజు సచేతనుడై లేచి కూర్చున్నాడు. వారందరూ ఆ బ్రాహ్మణుని ఆశ్చర్యంగా చూచి, 'బ్రహ్మస్వరూపా! మీరెవరు?' అని అడిగారు. రాజకుమారుడు జరిగిన వృత్తాంతమంతా వివరించాడు. రాజు తనను తిరిగి బ్రతికించిన బ్రాహ్మణోత్తమునకు పాదాభివందనం చేసి, 'మహాత్మా! ఏ పుణ్యం వలన మీకీ అలౌకిక శక్తి లభించింది?' అని అడిగాడు. అంతట ఆ బ్రాహ్మణుడు మధుర వాక్కులతో రాజా! నేను ప్రతిదినము తగిన సమయానికి నియమానుసారముగా భగవద్గీతలోని పన్నెండవ అధ్యాయాన్ని జపిస్తూ ఉంటాను. దాని వలననే నాకీ శక్తి లభించింది. ఆ శక్తి వల్లనే నీవు తిరిగి జన్మించావు." అన్నాడు. ఇది విని రాజు తన బ్రాహ్మణులతోపాటుగ ఆ మహర్షి వలన భగవద్గీత పన్నెండవ అధ్యాయాన్ని అధ్యయనం చేశాడు. అందువలన వారందరికీ ఉత్తమగతి లభించింది. ఆ అధ్యాయాన్ని విన్న అన్ని జీవులు కూడ మోక్షాన్ని పొందగలిగాయి."

అని పరమశివుడు పన్నెండవ అధ్యాయమగు భక్తియోగ మాహాత్మ్యానికి సంబంధించిన కథను వివరించాడు.

"ఇది భగవద్గీత ద్వాదశాధ్యాయ మాహాత్మ్యము" - దీనిని విష్ణుమూర్తి లక్ష్మీదేవికినీ, పరమశివుడు పార్వతీదేవికినీ వివరించిరి.

* * *

॥ ఓం శ్రీ పరమాత్మనే నమః ॥

## అథ ద్వాదశోఽధ్యాయః - భక్తియోగః

### అర్జున ఉవాచ

ఏవం సతతయుక్తా యే భక్తాస్త్వాం పర్యుపాసతే ।
యే చాప్యక్షరమవ్యక్తం తేషాం కే యోగవిత్తమాః ॥ 1 ॥

### శ్రీ భగవానువాచ

మయ్యావేశ్య మనో యే మాం నిత్యయుక్తా ఉపాసతే ।
శ్రద్ధయా పరయోపేతాః తే మే యుక్తతమా మతాః ॥ 2 ॥

యే త్వక్షరమనిర్దేశ్యమ్ అవ్యక్తం పర్యుపాసతే ।
సర్వత్రగమచింత్యం చ కూటస్థమచలం ధ్రువమ్ ॥ 3 ॥

సంనియమ్యేంద్రియగ్రామం సర్వత్ర సమబుద్ధయః ।
తే ప్రాప్నువంతి మామేవ సర్వభూతహితే రతాః ॥ 4 ॥

క్లేశోఽధికతరస్తేషామ్ అవ్యక్తాసక్తచేతసామ్ ।
అవ్యక్తా హి గతిర్దుఃఖం దేహవద్భిరవాప్యతే ॥ 5 ॥

యే తు సర్వాణి కర్మాణి మయి సన్న్యస్య మత్పరాః ।
అనన్యేనైవ యోగేన మాం ధ్యాయంత ఉపాసతే ॥ 6 ॥

తేషామహం సముద్ధర్తా మృత్యుసంసారసాగరాత్ ।
భవామి నచిరాత్ పార్థ మయ్యావేశితచేతసామ్ ॥ 7 ॥

మయ్యేవ మన ఆధత్స్వ మయి బుద్ధిం నివేశయ ।
నివసిష్యసి మయ్యేవ అత ఊర్ధ్వం న సంశయః ॥ 8 ॥

అథ చిత్తం సమాధాతుం న శక్నోషి మయి స్థిరమ్ ।
అభ్యాసయోగేన తతో మామిచ్ఛాప్తుం ధనంజయ ॥ 9 ॥

అభ్యాసేఽప్యసమర్థోఽసి మత్కర్మపరమో భవ ।
మదర్థమపి కర్మాణి కుర్వన్ సిద్ధిమవాప్స్యసి ॥ 10 ॥

అథైతదప్యశక్తోఽసి కర్తుం మద్యోగమాశ్రితః ।
సర్వకర్మఫలత్యాగం తతః కురు యతాత్మవాన్ ॥ 11 ॥

శ్రేయో హి జ్ఞానమభ్యాసాత్ జ్ఞానాద్ధ్యానం విశిష్యతే ।
ధ్యానాత్కర్మఫలత్యాగః త్యాగాచ్ఛాంతిరనంతరమ్ ॥ 12 ॥

అద్వేష్టా సర్వభూతానాం మైత్రః కరుణ ఏవ చ ।
నిర్మమో నిరహంకారః సమదుఃఖసుఖః క్షమీ ॥ 13 ॥

సంతుష్టస్సతతం యోగీ యతాత్మా దృఢనిశ్చయః ।
మయ్యర్పితమనోబుద్ధిః యో మద్భక్తస్స మే ప్రియః ॥ 14 ॥

యస్మాన్నోద్విజతే లోకో లోకాన్నోద్విజతే చ యః ।
హర్షామర్షభయోద్వేగైః ముక్తో యః స చ మే ప్రియః ॥ 15 ॥

అనపేక్షః శుచిర్దక్షః ఉదాసీనో గతవ్యథః ।
సర్వారంభపరిత్యాగీ యో మద్భక్తస్స మే ప్రియః ॥ 16 ॥

యో న హృష్యతి న ద్వేష్టి న శోచతి న కాంక్షతి ।
శుభాశుభపరిత్యాగీ భక్తిమాన్ యస్స మే ప్రియః ॥ 17 ॥

సమశ్శత్రౌ చ మిత్రే చ తథా మానావమానయోః ।
శీతోష్ణసుఖదుఃఖేషు సమస్సంగవివర్జితః ॥ 18 ॥

తుల్యనిందాస్తుతిర్మౌనీ సంతుష్టో యేన కేనచిత్ ।
అనికేతః స్థిరమతిః భక్తిమాన్ మే ప్రియో నరః ॥ 19 ॥

యే తు ధర్మ్యామృతమిదం యథోక్తం పర్యుపాసతే ।
శ్రద్దధానా మత్పరమా భక్తాస్తేఽతీవ మే ప్రియాః ॥ 20 ॥

ఓం తత్సదితి శ్రీమద్భగవద్గీతాసూపనిషత్సు
బ్రహ్మవిద్యాయాం యోగశాస్త్రే శ్రీకృష్ణార్జునసంవాదే
భక్తియోగో నామ ద్వాదశోఽధ్యాయః ॥౧౨॥

* * *

॥ ఓం పరమాత్మనే నమః ॥

# శ్రీమద్భగవద్గీత-త్రయోదశాధ్యాయ మాహాత్మ్యము

**పార్వతీ!** ఇప్పుడు నీకు భగవద్గీత పదమూడవ అధ్యాయం యొక్క మాహాత్మ్యాన్ని వివరిస్తాను. దీనివల్ల నీకెంతో ప్రసన్నత కలుగుతుంది విను. అని చెబుతున్నాడు మహేశ్వరుడు.

దక్షిణదేశంలో తుంగభద్రానదీతీరంలో 'హరిహరపురం' అనే ఒక రమణీయమైన నగరం ఉంది. అక్కడ శంకరుడే హరిహర రూపంతో విరాజమానుడై యున్నాడు. ఆయనను దర్శించినంతనే సర్వశుభములు కలుగుతాయి. ఆ పట్టణంలో 'హరిదీక్షితుడు' అనే ఒక శ్రోత్రియ బ్రాహ్మణుడు నివసిస్తున్నాడు. మహా విద్వాంసుడు. ఆయన భార్యను అందరూ 'దురాచారి' అని పిలిచేవారు. పేరుకు తగినట్లే ఆమె ప్రవర్తన కూడ ఉండేది. ఆమె భర్తకు ఎప్పుడూ చెడుమాటలు చెబుతూ ఉండేది. భర్తతో ఎప్పుడూ సరిగా కాపురం చేయలేదు. పేరుకు మాత్రం భార్య. భర్తతో పని ఉండి తమ ఇంటికి వచ్చే వ్యక్తులను ఆమె గద్దించి బెదిరించి హడావిడి చేస్తూ ఉండేది. కామోన్మత్తయై నిరంతరం వ్యభిచారులతో తిరుగుతూ ఉండేది. నగరంలో అయితే జన సంచారం ఎక్కువగా ఉండి ఆమె కామ కలాపాలకు వీలుగా ఉండేది కాదు. కావున నిర్జనమయిన, దుర్గమమయిన అడవిని ఆమె తన సంకేతస్థానంగా చేసుకొన్నది. ఒకరోజు రాత్రి ఒక్క కాముకుడు కూడ రాకపోవడం చేత ఆమె తిరిగి ఇంటికి వచ్చింది. అంతలోనే మళ్ళీ సంకేత స్థానానికి (వనంలోకి) వెళ్ళింది. ఆమె మనసంతా కామపరవశమై ఉంది. ఆమె ఒక్కొక్క పొదరిల్లు వెదికింది. ప్రతి చెట్టు దగ్గర చూచింది. తన ప్రియుడెవడయిన వచ్చాడేమోనని. కాని ఒక్కడూ లేడు. ఆమెకు పిచ్చెత్తినంత పనయింది. పెద్ద పెద్ద కేకలు పెడుతూ, అరుస్తూ, ఆ అడవిలో అటు ఇటు తిరగసాగింది. ఆమె చేస్తున్న పెద్ద

గోలకు నిద్రపోతున్న ఒక పులిమాత్రం లేచి పరుగెత్తుకొని వచ్చింది. ఆ చప్పుడు విని తన ప్రియుడెవడో వస్తున్నాడని ఆమె ఆశించింది. అంతవరకు చెట్టు చాటున ఉన్న ఆమె కనుపించడానికి బయటకు వచ్చింది. వెంటనే పులి ఆమె మీదకురికి ఆమెను నేల మీద పడవేసి చంపడానికి సిద్ధంగా ఉంది. ఇంతటి అవస్థలో కూడ ఆమె పెద్దగా అరుస్తూ 'ఓయ్ పెద్దపులీ! నీవు నన్నెందుకు చంపాలనుకొంటున్నావు? ముందీ సంగతి చెప్పు. తరువాత చంపవచ్చులే' అంది.

ఆ మాటలు విని ప్రచండ పరాక్రమం చూపించే శార్దూలం ఒక్క క్షణం తన ఆహారం విషయం అటుంచి, మందహాసం చేస్తూ మానవ భాషలో ఇలా అన్నది. దక్షిణదేశంలో 'మలాపహ' అనే ఒకనది ఉన్నది. ఆ నదీతీరంలో మునిపర్ణమనే నగరం. అక్కడ భగవానుడు పంచలింగ శంకరుడు విరాజమానుడై ఉన్నాడు. ఆ నగరంలో నేనొక బ్రాహ్మణ బాలకుడను. ఆ నది ఒడ్డున ఒక్కడ్నే కూర్చునే వాణ్ణి. యజ్ఞాధికారం లేని ప్రజలచే యజ్ఞాలు చేయించి, యజ్ఞభోక్తగా నేనే ఆ అన్నాన్ని తినేవాణ్ణి. ఇంతే కాదు. ధనలోభం చేత నేను వేదపాఠాలను కూడ అమ్ముకొనే వాణ్ణి. నా ధనలోభం ఎంతవరకు పెరిగిందంటే భిక్షగాళ్ళను కొట్టి వాళ్ళ వద్ద సొమ్ము కూడ అపహరించేవాణ్ణి. ఇతరులకు ఇవ్వవలసిన ధనాన్ని ఇచ్చేవాణ్ణి కాదు. ఋణాలు తీసుకొనే విషయంలో కూడ అందరిని మోసం చేసే వాణ్ణి. అలా కాలక్రమాన వయసు మళ్ళి, ముసలి వాడనయ్యాను. వెంట్రుకలు నెరిసి, కంటి చూపు తగ్గి, దంతాలూడి, ఉన్నప్పటికి కూడ నాకు దానాలు తీసుకొనే అలవాటు పోలేదు. ఏదయిన పర్వదినం వస్తే చాలు, నేను దర్భలు పుచ్చుకొని, నది ఒడ్డున కూర్చునే వాణ్ణి. శరీరవయవాలు ఇంకా శిథిలమైపోగా, నా వంటి బ్రాహ్మణుల ఇంటికి పోయి, తిని వచ్చేవాడను. అలాంటి పరిస్థితుల్లో నన్నొక కుక్క కరిచింది. ఒక్క క్షణంలో నేలమీద పడడం, మూర్ఛపోవడం, ప్రాణాలు పోవడం జరిగి పోయింది. తరువాత నాకీ వ్యాఘ్ర జన్మ ప్రాప్తించింది. అప్పటి నుండి ఈ అడవినాశ్రయించి, నా

పూర్వ పాపాలను నెమరు వేసుకొంటూ, ధర్మాత్ములు, మహానుభావులు, యతులు, యోగిపుంగవులు, గోవులు, పతివ్రతలు – వీరి జోలికి పోక, కేవలం పాపాత్ములు, దుర్మార్గులు, కులటలు మొదలయిన వారిని మాత్రమే చంపి భక్షిస్తున్నాను. నీవు కులటవు, అందుచేత నిన్ను తప్పక చంపి తిన వలసినదే" అంటూ, మాటమాటకు అవకాశమివ్వకుండ, తన కరుకైన గోళ్ళతో చీకి ఆమె శరీరాన్ని ముక్కలు ముక్కలు చేసి భక్షించింది.

తరువాత యమదూతలు ఆమె ఆత్మను యమపురికి తీసుకొని పోయారు. అక్కడ యముని ఆజ్ఞప్రకారం రక్తమలమూత్రాదులతో నిండిన భయంకరమయిన అసహ్యమయిన పెద్దపెద్ద గోతులలోనికి ఆమెను విసిరివేశారు. కోట్ల కల్పాల కాలం అక్కడ బాధలనుభవించి, మరల భూలోకంలో ఒక చండాలకులంలో అవతరించింది. అప్పుడు కూడ ఆమె పూర్వ విధానంలోనే ప్రవర్తించింది. ఆమెకు కుష్ఠు క్షయ వంటి వ్యాధులు సంక్రమించాయి. కంటి చూపు తగ్గింది. అలా కొంతకాలం పోయిన తరువాత ఆమె స్వస్థానమయిన హరిహరపురం చేరుకొంది. అప్పటి శర్వాణియైన జంభకాదేవిని దర్శించుకొంది. అప్పటి ఆలయంలో వాసుదేవుడనే పవిత్ర బ్రాహ్మణుడు భగవద్గీత పదమూడవ అధ్యాయమైన 'క్షేత్రక్షేత్రజ్ఞవిభాగయోగము'ను క్రమం తప్పకుండ నియమంతో అధ్యయనం చేస్తూ ఉండేవాడు. ఆమె ఆమహానుభావుని కూడ దర్శించుకొని, ఆయన చదువుతూన్న 13వ అధ్యాయాన్ని శ్రద్ధగా విన్నది. విన్నంతనే ఆమె జన్మాంతర పాపాలన్నీ నశించి ఆ చండాల శరీరం నుండి విముక్తి పొంది దివ్యదేహాన్ని ధరించి స్వర్గలోకం చేరుకొంది.

"ఇది భగవద్గీత త్రయోదశాధ్యాయ మాహాత్మ్యము" – దీనిని విష్ణుమూర్తి లక్ష్మీదేవికినీ, పరమశివుడు పార్వతీదేవికినీ వినిపించిరి.

* * *

॥ ఓం పరమాత్మనే నమః ॥

# అథ త్రయోదశోఽధ్యాయః - క్షేత్రక్షేత్రజ్ఞ విభాగయోగః

## శ్రీ భగవానువాచ

ఇదం శరీరం కౌంతేయ క్షేత్రమిత్యభిధీయతే ।
ఏతద్యో వేత్తి తం ప్రాహుః క్షేత్రజ్ఞ ఇతి తద్విదః ॥ 1 ॥

క్షేత్రజ్ఞం చాపి మాం విద్ధి సర్వక్షేత్రేషు భారత ।
క్షేత్రక్షేత్రజ్ఞయోః జ్ఞానం యత్తద్ జ్ఞానం మతం మమ ॥ 2 ॥

తత్ క్షేత్రం యచ్చ యాదృక్చ యద్వికారి యతశ్చ యత్ ।
స చ యో యత్ప్రభావశ్చ తత్సమాసేన మే శృణు ॥ 3 ॥

ఋషిభిర్బహుధా గీతం ఛందోభిర్వివిధైః పృథక్ ।
బ్రహ్మసూత్రపదైశ్చైవ హేతుమద్భిర్వినిశ్చితైః ॥ 4 ॥

మహాభూతాన్యహంకారో బుద్ధిరవ్యక్తమేవ చ ।
ఇంద్రియాణి దశైకం చ పంచ చేంద్రియగోచరాః ॥ 5 ॥

ఇచ్ఛా ద్వేషః సుఖం దుఃఖం సంఘాతశ్చేతనా ధృతిః ।
ఏతత్ క్షేత్రం సమాసేన సవికారముదాహృతమ్ ॥ 6 ॥

అమానిత్వమదంభిత్వమ్ అహింసా క్షాంతిరార్జవమ్ ।
ఆచార్యోపాసనం శౌచం స్థైర్యమాత్మవినిగ్రహః ॥ 7 ॥

ఇంద్రియార్థేషు వైరాగ్యమ్ అనహంకార ఏవ చ ।
జన్మమృత్యుజరావ్యాధిదుఃఖదోషానుదర్శనమ్ ॥ 8 ॥

అసక్తిరనభిష్వంగః పుత్రదారగృహాదిషు ।
నిత్యం చ సమచిత్తత్వమ్ ఇష్టానిష్టోపపత్తిషు ॥ 9 ॥

మయి చానన్యయోగేన భక్తిరవ్యభిచారిణీ ।
వివిక్తదేశసేవిత్వమ్ అరతిర్జనసంసది ॥ 10 ॥

అధ్యాత్మజ్ఞాననిత్యత్వం తత్త్వజ్ఞానార్థదర్శనమ్ ।
ఏతద్ జ్ఞానమితి ప్రోక్తమ్ అజ్ఞానం యదతోఽన్యథా ॥ 11 ॥

జ్ఞేయం యత్తత్ ప్రవక్ష్యామి యద్ జ్ఞాత్వామృతమశ్నుతే ।
అనాదిమత్పరం బ్రహ్మ న సత్తన్నాసదుచ్యతే ॥ 12 ॥

సర్వతః పాణిపాదం తత్ సర్వతోఽక్షిశిరోముఖమ్ ।
సర్వతః శ్రుతిమల్లోకే సర్వమావృత్య తిష్ఠతి ॥ 13 ॥

సర్వేంద్రియగుణాభాసం సర్వేంద్రియవివర్జితమ్ ।
అసక్తం సర్వభృచ్చైవ నిర్గుణం గుణభోక్తృ చ ॥ 14 ॥

బహిరంతశ్చ భూతానామ్ అచరం చరమేవ చ ।
సూక్ష్మత్వాత్తదవిజ్ఞేయం దూరస్థం చాంతికే చ తత్ ॥ 15 ॥

అవిభక్తం చ భూతేషు విభక్తమివ చ స్థితమ్ ।
భూతభర్తృ చ తజ్జ్ఞేయం గ్రసిష్ణు ప్రభవిష్ణు చ ॥ 16 ॥

జ్యోతిషామపి తజ్జ్యోతిః తమసః పరముచ్యతే ।
జ్ఞానం జ్ఞేయం జ్ఞానగమ్యం హృది సర్వస్య విష్ఠితమ్ ॥ 17 ॥

ఇతి క్షేత్రం తథా జ్ఞానం జ్ఞేయం చోక్తం సమాసతః ।
మద్భక్త ఏతద్విజ్ఞాయ మద్భావాయోపపద్యతే ॥ 18 ॥

ప్రకృతిం పురుషం చైవ విద్ధ్యనాదీ ఉభావపి ।
వికారాంశ్చ గుణాంశ్చైవ విద్ధి ప్రకృతిసంభవాన్ ॥ 19 ॥

కార్యకరణకర్తృత్వే హేతుః ప్రకృతిరుచ్యతే ।
పురుషః సుఖదుఃఖానాం భోక్తృత్వే హేతురుచ్యతే ॥ 20 ॥

పురుషః ప్రకృతిస్థో హి భుంక్తే ప్రకృతిజాన్ గుణాన్ ।
కారణం గుణసంగోఽస్య సదసద్యోనిజన్మసు ॥ 21 ॥

ఉపద్రష్టానుమంతా చ భర్తా భోక్తా మహేశ్వరః ।
పరమాత్మేతి చాప్యుక్తో దేహేఽస్మిన్ పురుషః పరః ॥ 22 ॥

య ఏవం వేత్తి పురుషం ప్రకృతిం చ గుణైస్సహ ।
సర్వథా వర్తమానోఽపి న స భూయోఽభిజాయతే ॥ 23 ॥

ధ్యానేనాత్మని పశ్యంతి కేచిదాత్మానమాత్మనా ।
అన్యే సాంఖ్యేన యోగేన కర్మయోగేన చాపరే ॥ 24 ॥

అన్యే త్వేవమజానంతః శ్రుత్వాన్యేభ్య ఉపాసతే ।
తేఽపి చాతితరంత్యేవ మృత్యుం శ్రుతిపరాయణాః ॥ 25 ॥

యావత్సంజాయతే కించిత్ సత్త్వం స్థావరజంగమమ్ ।
క్షేత్రక్షేత్రజ్ఞసంయోగాత్ తద్విద్ధి భరతర్షభ ॥ 26 ॥

సమం సర్వేషు భూతేషు తిష్ఠంతం పరమేశ్వరమ్ ।
వినశ్యత్స్వవినశ్యంతం యః పశ్యతి స పశ్యతి ॥ 27 ॥

సమం పశ్యన్ హి సర్వత్ర సమవస్థితమీశ్వరమ్ ।
న హినస్త్యాత్మనాత్మానం తతో యాతి పరాం గతిమ్ ॥ 28 ॥

ప్రకృత్యైవ చ కర్మాణి క్రియమాణాని సర్వశః ।
యః పశ్యతి తథాత్మానమ్ అకర్తారం స పశ్యతి ॥ 29 ॥

యదా భూతపృథగ్భావమ్ ఏకస్థమనుపశ్యతి ।
తత ఏవ చ విస్తారం బ్రహ్మ సంపద్యతే తదా ॥ 30 ॥

అనాదిత్వాన్నిర్గుణత్వాత్ పరమాత్మాయమవ్యయః ।
శరీరస్థోఽపి కౌంతేయ న కరోతి న లిప్యతే ॥ 31 ॥

యథా సర్వగతం సౌక్ష్మ్యాత్ ఆకాశం నోపలిప్యతే ।
సర్వత్రావస్థితో దేహే తథాత్మా నోపలిప్యతే ॥ 32 ॥

యథా ప్రకాశయత్యేకః కృత్స్నం లోకమిమం రవిః ।
క్షేత్రం క్షేత్రీ తథా కృత్స్నం ప్రకాశయతి భారత ॥ 33 ॥

క్షేత్రక్షేత్రజ్ఞయోరేవమ్ అంతరం జ్ఞానచక్షుషా ।
భూతప్రకృతిమోక్షం చ యే విదుర్యాంతి తే పరమ్ ॥ 34 ॥

ఓం తత్సదితి శ్రీభగవద్గీతాసూపనిషత్సు
బ్రహ్మవిద్యాయాం యోగశాస్త్రే శ్రీకృష్ణార్జునసంవాదే
క్షేత్రక్షేత్రజ్ఞవిభాగయోగో నామ త్రయోదశోఽధ్యాయః ॥౧౩॥

* * *

॥ ఓం శ్రీపరమాత్మనే నమః ॥

# శ్రీమద్భగవద్గీత-చతుర్దశాధ్యాయ మాహాత్మ్యము

**పార్వతీ!** సమస్త భవబంధాల నుండి విముక్తిని ప్రసాదించే పదునాల్గవ అధ్యాయం [గుణత్రయవిభాగయోగం] యొక్క మాహాత్మ్యాన్ని తెలియ జెప్పే కథను వినిపిస్తాను. సావధానముగా విను అని ప్రారంభిస్తున్నాడు శివుడు.

సింహళ ద్వీపంలో విక్రమ బేతాళుడనే రాజుండేవాడు. అతడు సింహ పరాక్రముడు. కళానిధి. ఒకనాడాయన వేట నిమిత్తం ఉత్సాహంతో రాజకుమారులతోపాటు రెండు ఆడకుక్కలను కూడ తీసుకొని అడవికి వెళ్ళాడు. వారు వనానికి చేరిన తరువాత వాళ్ళను చూచి ఒక కుందేలు భయపడి మహావేగంతో పరుగెత్తసాగింది. రాజు ఒక కుక్కను వదిలాడు. కుందేలు ప్రాణభయంతో పరుగెత్తి పరుగెత్తి అలసిపోయి ఒక కందకంలో పడిపోయింది. అందులో పడినా అది కుక్కకు అందకుండా తప్పించుకొంది, ప్రక్కనే ఒక మునీశ్వరుని ప్రశాంతాశ్రమం ఉన్నది. అక్కడ లేళ్ళు (జింకలు) నిర్భయంగా అన్ని చెట్ల క్రింద తిరుగుతున్నాయి. కోతులు కూడ క్రింద పడిన ఫలాలతోనే తృప్తి పొందుతున్నాయి. అక్కడ సింహం ఏనుగు గున్నలతో ఆడుకుంటున్నది. సర్పములు నిర్భయముగా నెమళ్ళ రెక్కలలో ఇమిడి పోతున్నాయి. ఆ ఆశ్రమంలో వత్సుడనే పేరుగల ఒక మహర్షి ఉన్నాడు. ఆయన జితేంద్రియుడు. శాంతచిత్తుడై నిరంతరం భగవద్గీత పదునాల్గవ అధ్యాయాన్ని పఠిస్తూ ఉండేవాడు. ఆశ్రమంలో ఆయన శిష్యుడొకడు ప్రతిరోజు ఆయన పాదపద్మాలను భక్తితో కడిగేవాడు. ఆ శిష్యుడు కూడ ప్రతిరోజు పదునాల్గవ అధ్యాయం చదివేవాడు. ఆయన గురువుగారి కాళ్ళు కడిగిన నీళ్ళతో ఆ కందకం నిండినది. అప్పటి మట్టి కూడ బురదగా ఉంది. అందులో పడిన వెంటనే కుందేలు ఒక దివ్య విమానం అధిరోహించి

స్వర్గలోకం చేరుకొంది. కుక్క దాన్ని వెంటపడుతూ వచ్చింది కదా! ఆ కందకంలోని బురద కొంత కుక్క మీద పడింది. ఆకలిదప్పులతో ఉన్న కుక్క కూడ వెంటనే రమణీయమయిన దివ్యాంగన రూపం ధరించి గంధర్వులు తెచ్చిన దివ్య విమానం మీద స్వర్గలోకానికి వెళ్ళిపోయింది. ఈ దృశ్యాన్ని చూస్తున్న ముని శిష్యుడు తనలో తాను నవ్వుకొన్నాడు. ఆ రెండు జీవుల పూర్వజన్మ వైరం గురించి తలచుకొంటే అతనికి ఆశ్చర్యం వేసింది. ఆ దృశ్యాన్ని చూచిన రాజుకూడా విస్మయంతో చూస్తూ ఉండిపోయాడు. రాజు ఎంతో భక్తితో మునికి ప్రణమిల్లి, విప్రోత్తమ! ఈ కుందేలు, కుక్క నీచజన్మల నెత్తినా, జ్ఞానహీనులయినా, అవి స్వర్గానికి ఎలా పోగలిగాయి? దీనికి కారణం ఏమిటి? దయచేసి చెప్పండి." అని ప్రార్థించాడు.

శిష్యుడిలా చెప్పసాగాడు -

రాజా! ఈ ఆశ్రమంలో వత్సుడనే పేరుగల బ్రాహ్మణుడు మాగురువర్యులున్నారు. వారు గొప్ప జితేంద్రియులు. ఆయన అనునిత్యం భగవద్గీత పదునాల్గవ అధ్యాయాన్ని పఠిస్తూ ఉంటారు. గురువర్యులతో నేను కూడ శ్రద్ధగా ఆ అధ్యాయాన్ని చదువుతాను. నేను మాగురువుగారి కాళ్ళు కడిగిన నీళ్ళ వల్ల ఏర్పడిన కందకం అది. ఆ కందకంలో పడిన కుందేలుతోపాటు, ఆ బురద అంటుకున్న కుక్కకు కూడ స్వర్గలోకం ప్రాప్తించింది. అందుకే నాకు నవ్వు వచ్చింది. అందుకు ఇంకొక కారణం కూడ ఉంది. మహారాష్ట్రలో 'ప్రత్యుదకము' అనే ఒక గొప్ప నగరం ఉంది. అందు కేశవుడనే బ్రాహ్మణుడు నివసించేవాడు. అతడు మహా కపటి. అతని భార్య పేరు విలోభన. ఆమె ఇష్టం వచ్చినట్లు తిరిగేది. అందుచేత అతడు కోపించి, జీవితాంతం ఇది బ్రతికున్నా దీనితో నాకు విరోధమే కదా అనుకొని ఒకరోజున ఆమెను చంపివేశాడు. ఆ పాపం వల్ల అతడు కుందేలయి పుట్టాడు. ఆమె ఆడకుక్కగా జన్మించింది. జన్మాంతర వైరాన్నే ఇప్పుడు కూడ కనబరచారు." అని చెప్పాడు.

పార్వతీ! ఈ కథ విని శ్రద్ధాళువయిన రాజు కూడ ప్రతిరోజు భగవద్గీత గుణత్రయ విభాగయోగం అనెడు పదునాల్గవ అధ్యాయాన్ని శ్రద్ధా భక్తులతో చదువుతూ అంత్యకాలంలో పరమపదాన్ని చేరుకొన్నాడు.

"ఇది భగవద్గీత చతుర్దశాధ్యాయ మాహాత్మ్యము" - దీనిని విష్ణుమూర్తి లక్ష్మీదేవికినీ, పరమశివుడు పార్వతీదేవికినీ వినిపించిరి.

* * *

॥ ఓం శ్రీపరమాత్మనే నమః ॥

## అథ చతుర్దశోఽధ్యాయః - గుణత్రయవిభాగయోగః

### శ్రీభగవానువాచ

పరం భూయః ప్రవక్ష్యామి జ్ఞానానాం జ్ఞానముత్తమమ్ ।
యద్‌జ్ఞాత్వా మునయస్సర్వే పరాం సిద్ధిమితో గతాః ॥ 1 ॥

ఇదం జ్ఞానముపాశ్రిత్య మమ సాధర్మ్యమాగతాః ।
సర్గేఽపి నోపజాయంతే ప్రలయే న వ్యథంతి చ ॥ 2 ॥

మమ యోనిర్మహద్బ్రహ్మ తస్మిన్ గర్భం దధామ్యహమ్ ।
సంభవః సర్వభూతానాం తతో భవతి భారత ॥ 3 ॥

సర్వయోనిషు కౌంతేయ మూర్తయః సంభవంతి యాః ।
తాసాం బ్రహ్మ మహద్యోనిః అహం బీజప్రదః పితా ॥ 4 ॥

సత్త్వం రజస్తమ ఇతి గుణాః ప్రకృతిసంభవాః ।
నిబధ్నంతి మహాబాహో దేహే దేహినమవ్యయమ్ ॥ 5 ॥

తత్ర సత్త్వం నిర్మలత్వాత్ ప్రకాశకమనామయమ్ ।
సుఖసంగేన బధ్నాతి జ్ఞానసంగేన చానఘ ॥ 6 ॥

రజో రాగాత్మకం విద్ధి తృష్ణాసంగసముద్భవమ్ ।
తన్నిబధ్నాతి కౌంతేయ కర్మసంగేన దేహినమ్ ॥ 7 ॥

తమస్త్వజ్ఞానజం విద్ధి మోహనం సర్వదేహినామ్ ।
ప్రమాదాలస్యనిద్రాభిః తన్నిబధ్నాతి భారత ॥ 8 ॥

సత్త్వం సుఖే సంజయతి రజః కర్మణి భారత ।
జ్ఞానమావృత్య తు తమః ప్రమాదే సంజయత్యుత ॥ 9 ॥

రజస్తమశ్చాభిభూయ సత్త్వం భవతి భారత ।
రజఃసత్త్వం తమశ్చైవ తమః సత్త్వం రజస్తథా ॥ 10 ॥

సర్వద్వారేషు దేహేఽస్మిన్ ప్రకాశ ఉపజాయతే ।
జ్ఞానం యదా తదా విద్యాత్ వివృద్ధం సత్త్వమిత్యుత ॥ 11 ॥

లోభః ప్రవృత్తిరారంభః కర్మణామశమః స్పృహా ।
రజస్యేతాని జాయంతే వివృద్ధే భరతర్షభ ॥ 12 ॥

అప్రకాశోఽప్రవృత్తిశ్చ ప్రమాదో మోహ ఏవ చ ।
తమస్యేతాని జాయంతే వివృద్ధే కురునందన ॥ 13 ॥

యదా సత్త్వే ప్రవృద్ధే తు ప్రలయం యాతి దేహభృత్ ।
తదోత్తమవిదాం లోకాన్ అమలాన్ ప్రతిపద్యతే ॥ 14 ॥

రజసి ప్రలయం గత్వా కర్మసంగిషు జాయతే ।
తథా ప్రలీనస్తమసి మూఢయోనిషు జాయతే ॥ 15 ॥

కర్మణః సుకృతస్యాహుః సాత్త్వికం నిర్మలం ఫలమ్ ।
రజసస్తు ఫలం దుఃఖమ్ అజ్ఞానం తమసః ఫలమ్ ॥ 16 ॥

సత్త్వాత్ సంజాయతే జ్ఞానం రజసో లోభ ఏవ చ ।
ప్రమాదమోహౌ తమసో భవతోఽజ్ఞానమేవ చ ॥ 17 ॥

ఊర్ధ్వం గచ్ఛంతి సత్త్వస్థా మధ్యే తిష్ఠంతి రాజసాః ।
జఘన్యగుణవృత్తిస్థా అధో గచ్ఛంతి తామసాః ॥ 18 ॥

నాన్యం గుణేభ్యః కర్తారం యదా ద్రష్టానుపశ్యతి ।
గుణేభ్యశ్చ పరం వేత్తి మద్భావం సోఽధిగచ్ఛతి ॥ 19 ॥

గుణానేతానతీత్య త్రీన్ దేహీ దేహసముద్భవాన్ ।
జన్మమృత్యుజరాదుఃఖైః విముక్తోఽమృతమశ్నుతే ॥ 20 ॥

కైర్లింగైః త్రీన్ గుణానేతాన్ అతీతో భవతి ప్రభో ।
కిమాచారః కథం చైతాన్ త్రీన్ గుణానతివర్తతే ॥ 21 ॥

శ్రీ భగవానువాచ

ప్రకాశం చ ప్రవృత్తిం చ మోహమేవ చ పాండవ ।
న ద్వేష్టి సంప్రవృత్తాని న నివృత్తాని కాంక్షతి ॥ 22 ॥

ఉదాసీనవదాసీనో గుణైర్యో న విచాల్యతే ।
గుణా వర్తంత ఇత్యేవ యోఽవతిష్ఠతి నేఙ్గతే ॥ 23 ॥

సమదుఃఖసుఖః స్వస్థః సమలోష్టాశ్మకాంచనః ।
తుల్యప్రియాప్రియో ధీరః తుల్యనిందాత్మసంస్తుతిః ॥ 24 ॥

మానావమానయోస్తుల్యః తుల్యో మిత్రారిపక్షయోః ।
సర్వారంభపరిత్యాగీ గుణాతీతః స ఉచ్యతే ॥ 25 ॥

మాం చ యోఽవ్యభిచారేణ భక్తియోగేన సేవతే ।
స గుణాన్ సమతీత్యైతాన్ బ్రహ్మభూయాయ కల్పతే ॥ 26 ॥

బ్రహ్మణో హి ప్రతిష్ఠాహమ్ అమృతస్యావ్యయస్య చ ।
శాశ్వతస్య చ ధర్మస్య సుఖస్యైకాంతికస్య చ ॥ 27 ॥

ఓం తత్సదితి శ్రీమద్భగవద్గీతాసూపనిషత్సు
బ్రహ్మవిద్యాయాం యోగశాస్త్రే శ్రీకృష్ణార్జునసంవాదే
గుణత్రయవిభాగయోగో నామ చతుర్దశోఽధ్యాయః ॥౧౪॥

॥ ఓం శ్రీపరమాత్మనే నమః ॥

# శ్రీమద్భగవద్గీత-పంచదశాధ్యాయ మాహాత్మ్యము

**పార్వతీ!** ఇప్పుడు నీకు పదునైదవ అధ్యాయం యొక్క మహాత్మ్యాన్ని తెలిపెద వినుము. గౌడ దేశంలో కృపాణ నారసింహుడనే పేరుగల ఒకరాజుండేవాడు. అతని ఖడ్గఘాటికి యుద్ధంలో దేవతలు కూడ తలవంచేవారు. అతని సేనాపతి పేరు సరభమేరుండుడు. అతడు శాస్త్రవిద్యలలో నిధి. ప్రచండ బలశాలి. ఒక సమయంలో అతడు పాపాలోచన పరుడై రాజకుమారుల సహితంగా రాజును వధించి తానే రాజ్యమేలాలను కొన్నాడు. ఈ ఆలోచన వచ్చిన కొద్ది కాలానికే అతడు కలరావ్యాధితో మరణించాడు. కొద్ది రోజులకే ఆ పాపాత్ముడు తన పూర్వజన్మ కర్మఫలితంగా ఒక తేజశ్శాలియైన గుఱ్ఱమై పుట్టాడు. ఆ గుఱ్ఱం చక్కని లక్షణాలతో ఉంది. అశ్వలక్షణాలు బాగా తెలుసున్న వైశ్యకుమారుడొకడు దాన్ని మూల్యం చెల్లించి కొన్నాడు. మొత్తం మీద దానిని రాజధానికి తీసుకొని వచ్చాడు. దాన్ని రాజుగారికే విక్రయించాలని తెచ్చాడు. వైశ్యునకు రాజుగారితో పరిచయమున్నా, ద్వారపాలకుడు వెళ్ళి రాజుతో చెప్పాడు. రాజు లోపలికి రమ్మని కబురంపాడు. 'ఏమిపనిమీద వచ్చావు?' అని అడిగాడు రాజు. దేవ! సింధు దేశం నుండి వచ్చిన, ఉత్తమలక్షణ సంపన్నమనదగిన, త్రిలోక రత్నమైన ఒక అశ్వాన్ని చాలఖరీదు పెట్టి కొని తెచ్చాను. మీరు చూడండి.' అన్నాడు 'సరే ఆ గుఱ్ఱాన్ని తీసుకురా' భటుని ఆజ్ఞాపించాడు రాజు.

నిజానికి ఆ గుఱ్ఱం ఉచ్చైశ్రవంతో సమానమయినది. చాల అందమైనది. శుభలక్షణాలతో కూడుకొన్నది. వైశ్యుడు తీసుకొని వచ్చిన అశ్వాన్ని చూచి అశ్వలక్షణాలు తెలిసిన అమాత్యులు దానిని ప్రశంసించారు. రాజు మహదానందం పొంది, వైశ్యుడు అడిగినంత ధనాన్ని, బంగారాన్ని ఇచ్చి ఆ అశ్వాన్ని కొన్నాడు. కొన్నాళ్ళు గడిచిన

పిమ్మట రాజు వేటకు వెళ్ళాలనే తలంపుతో ఆ గుఱ్ఱాన్నెక్కి అడవికి వెళ్ళాడు. అక్కడ మృగాల వెనుక తన గుఱ్ఱాన్ని పరుగెత్తించాడు. రాజు వేగంగా వెళ్ళడం చేత తన వెనుక వస్తున్న సైనికుల గుంపులన్నీ విడిపోయాయి. వాళ్ళు లేళ్ళను వేటాడుకొంటూ చాల దూరం పోయారు. రాజు కూడ అలిసిపోయాడు. వ్యాకుల చిత్తుడయ్యాడు. దాహం వేస్తోంది. మంచినీళ్ళకు వెతక సాగాడు. గుఱ్ఱాన్ని ఒక చెట్టు కొమ్మకు కట్టి మంచినీరు త్రాగి ఒక చెట్టు క్రింద వేదికపై కూర్చున్నాడు. ఇంతలో ఎక్కడినుండి వచ్చిందో ఒక ఆకు గాలికి ఎగిరి వచ్చి అతడు కూర్చున్న గట్టుపై పడింది. దానిపై ఏదో వ్రాయబడి ఉన్నట్లు గ్రహించి, తీసి, రాజు పైకి చదివాడు. అది భగవద్గీత పదునైదవ అధ్యాయంలోని ఒక శ్లోకంలోని సగభాగం, ఆ శ్లోక భాగాన్ని విన్నంతనే గుఱ్ఱం వెంటనే నేలమీద పడిపోయింది. వెంటనే రాజు అక్కడకు వచ్చాడు. ఆ గుఱ్ఱం తన ప్రస్తుత జన్మను విడిచి దాని ఆత్మ ఒక దివ్యవిమానాన్నధిరోహించి, స్వర్గలోకానికి వెళ్ళి పోయింది. రాజు చేసేదేమీ లేక నెమ్మదిగా దగ్గరున్న ఒక కొండపైకెక్కాడు. అక్కడ కొంచెం దూరంలో ఒక ముని ఆశ్రమం కనిపించింది. అక్కడ నాగకేసరాలు, అరటి, మామిడి, కొబ్బరి మొదలైన ఫలవృక్షాలు సమృద్ధిగా ఉన్నాయి. ఆశ్రమంలోపల ముని కూర్చుని ఉన్నాడు. ఆయనకు సాంసారిక బంధాలేవీ లేవు. రాజు ఆయనకు భక్తితో ప్రణమిల్లి 'ఆర్యా! నా గుఱ్ఱం కొంతసేపటి క్రితమే స్వర్గలోకానికి వెళ్ళిపోయింది. కారణం ఏమిటో దయచేసి చెప్పండి.' అని అడిగాడు. త్రికాల దర్శి, మంత్రవేత్త, మహాపురుషశ్రేష్ఠుడు అయిన విష్ణుశర్మ అను పేరుగల మహర్షి 'రాజా! పూర్వకాలంలో నీ వద్ద ఒక సేనాపతి ఉండేవాడు. అతనిపేరు సరభమేరుండుడు కదా! అతడు నీ పుత్రులతో సహా నిన్ను ముట్టుపెట్టి, స్వయంగా రాజ్యాన్ని పాలించాలని భావించాడు. ఇంతలో అతనికి కలరావ్యాధి సోకి అతడు మరణించాడు కదా! ఆ పాపం వల్లనే అతడు అశ్వమైపుట్టి మరల నీ వద్దకు చేరాడు. నీవు ఈ రోజున

పత్రము మీద వ్రాసి ఉన్నది చదివావుకదా. అదే మనుకున్నావు? భగవద్గీత పదునైదవ అధ్యాయం పురుషోత్తమ యోగంలోని ఒక శ్లోకపాదం. నీ ముఖతః వచ్చిన ఆ గీతావాక్యం విన్న వెంటనే దానికి మోక్షం కలిగి విష్ణుసాయుజ్యం పొందాడు.' అని చెప్పాడు మహర్షి.

తదనంతరం రాజుగారిని వెతుక్కొంటూ అక్కడకు చేరిన పరివార మంతా ఈ వృత్తాంతాన్ని విన్నారు. వారందరితో సహా రాజు మునికి ప్రణమిల్లి ఆశీస్సులు పొంది, ఆ పత్రఖండాన్ని తన వెంటబెట్టుకొని నగరం చేరుకొన్నాడు. అప్పటి నుండి ప్రతిరోజు ఆ పత్రంలోని పాదాన్ని భక్తి విశ్వాసాలతో జపింప సాగాడు. కొంతకాలం గడచిన పిమ్మట రాజరికం పట్ల విరక్తుడై తన కుమారుడయిన సింహబలునికి పట్టాభిషేకం చేసి, రాజ్యాన్ని, చక్కని మంత్రులను అతని కప్పగించి, విశుద్ధ చిత్తంతో భగవద్గీత పదునైదవ అధ్యాయన్ని పారాయణ చేసుకొంటూ కొంతకాలానికి విష్ణుసాయుజ్యం చేరుకొన్నాడు. "ఇది భగవద్గీత పంచదశాధ్యాయ మాహాత్మ్యము" - దీనిని విష్ణుమూర్తి లక్ష్మీదేవికినీ, పరమశివుడు పార్వతీదేవికినీ వినిపించిరి.

* * *

॥ ఓం శ్రీపరమాత్మనే నమః ॥

## అథ పంచదశోఽధ్యాయః - పురుషోత్తమయోగః

శ్రీ భగవానువాచ

ఊర్ధ్వమూలమధశ్శాఖమ్ అశ్వత్థం ప్రాహురవ్యయమ్ ।
ఛందాంసి యస్య పర్ణాని యస్తం వేద స వేదవిత్ ॥ 1 ॥

అధశ్చోర్ధ్వం ప్రసృతాస్తస్య శాఖా
గుణప్రవృద్ధా విషయప్రవాలాః ।
అధశ్చ మూలాన్యనుసంతతాని
కర్మానుబంధీని మనుష్యలోకే ॥ 2 ॥

న రూపమస్యేహ తథోపలభ్యతే
నాంతో న చాదిర్న చ సంప్రతిష్ఠా ।
అశ్వత్థమేనం సువిరూఢమూలమ్
అసంగశస్త్రేణ దృఢేన ఛిత్త్వా ॥ 3 ॥

తతః పదం తత్పరిమార్గితవ్యం
యస్మిన్గతా న నివర్తంతి భూయః ।
తమేవ చాద్యం పురుషం ప్రపద్యే
యతః ప్రవృత్తిః ప్రసృతా పురాణీ ॥ 4 ॥

నిర్మానమోహా జితసంగదోషా
అధ్యాత్మనిత్యా వినివృత్తకామాః ।
ద్వంద్వైర్విముక్తాః సుఖదుఃఖసంజ్ఞైః
గచ్ఛంత్యమూఢాః పదమవ్యయం తత్ ॥ 5 ॥

న తద్భాసయతే సూర్యో న శశాంకో న పావకః ।
యద్గత్వా న నివర్తంతే తద్ధామ పరమం మమ ॥ 6 ॥

మమైవాంశో జీవలోకే జీవభూతః సనాతనః ।
మనఃషష్ఠానీంద్రియాణి ప్రకృతిస్థాని కర్షతి ॥ 7 ॥

శరీరం యదవాప్నోతి యచ్చాప్యుత్క్రామతీశ్వరః ।
గృహీత్వైతాని సంయాతి వాయుర్గన్ధానివాశయాత్ ॥ 8 ॥

శ్రోత్రం చక్షుః స్పర్శనం చ రసనం ఘ్రాణమేవ చ ।
అధిష్ఠాయ మనశ్చాయం విషయానుపసేవతే ॥ 9 ॥

ఉత్క్రామంతం స్థితం వాపి భుఞ్జానం వా గుణాన్వితమ్ ।
విమూఢా నానుపశ్యన్తి పశ్యన్తి జ్ఞానచక్షుషః ॥ 10 ॥

యతంతో యోగినశ్చైనం పశ్యంత్యాత్మన్యవస్థితమ్ ।
యతంతోఽప్యకృతాత్మానో నైనం పశ్యంత్యచేతసః ॥ 11 ॥

యదాదిత్యగతం తేజో జగద్భాసయతేఽఖిలమ్ ।
యచ్చన్ద్రమసి యచ్చాగ్నౌ తత్తేజో విద్ధి మామకమ్ ॥ 12 ॥

గామావిశ్య చ భూతాని ధారయామ్యహమోజసా ।
పుష్ణామి చౌషధీః సర్వాః సోమో భూత్వా రసాత్మకః ॥ 13 ॥

అహం వైశ్వానరో భూత్వా ప్రాణినాం దేహమాశ్రితః ।
ప్రాణాపానసమాయుక్తః పచామ్యన్నం చతుర్విధమ్ ॥ 14 ॥

సర్వస్య చాహం హృది సన్నివిష్టో
మత్తః స్మృతిర్ జ్ఞానమపోహనం చ ।
వేదైశ్చ సర్వైరహమేవ వేద్యో
వేదాన్తకృద్వేదవిదేవ చాహమ్ ॥ 15 ॥

ద్వావిమౌ పురుషౌ లోకే క్షరశ్చాక్షర ఏవ చ ।
క్షరః సర్వాణి భూతాని కూటస్థోఽక్షర ఉచ్యతే ॥ 16 ॥

ఉత్తమః పురుషస్త్వన్యః పరమాత్మేత్యుదాహృతః ।
యో లోకత్రయమావిశ్య బిభర్త్యవ్యయ ఈశ్వరః ॥ 17 ॥

యస్మాత్ క్షరమతీతోఽహమక్షరాదపి చోత్తమః ।
అతోఽస్మి లోకే వేదే చ ప్రథితః పురుషోత్తమః ॥ 18 ॥

యో మామేవమసమ్మూఢో జానాతి పురుషోత్తమమ్ ।
స సర్వవిద్భజతి మాం సర్వభావేన భారత ॥ 19 ॥

ఇతి గుహ్యతమం శాస్త్రమ్ ఇదముక్తం మయానఘ ।
ఏతద్ బుద్ధ్వా బుద్ధిమాన్ స్యాత్ కృతకృత్యశ్చ భారత ॥ 20 ॥

ఓం తత్సదితి శ్రీమద్భగవద్గీతాసూపనిషత్సు
బ్రహ్మవిద్యాయాం యోగశాస్త్రే శ్రీకృష్ణార్జునసంవాదే
పురుషోత్తమయోగో నామ పంచదశోఽధ్యాయః ॥౧౫॥

॥ ఓం శ్రీ పరమాత్మనే నమః ॥

# శ్రీమద్భగవద్గీత-షోడశాధ్యాయ మాహాత్మ్యము

పార్వతీ! ఇప్పుడు నీకు 16వ అధ్యాయం యొక్క మాహాత్మ్యాన్ని వివరిస్తున్నాను. శ్రద్ధగా ఆలకించుము అని ప్రారంభించాడు శివుడు.

గుజరాత్‌లో సౌరాష్ట్ర అనే నగరం ఉంది. అక్కడ ఖడ్గబాహువనే రాజు రాజ్యపాలన చేస్తూ ఉండేవాడు. అతడు రెండవ ఇంద్రుని వలె ప్రతాపవంతుడు. ఆయనకు ఒక మదపుటేనుగు ఉండేది. అది బాగా మత్తెక్కి వీరవిహారం చేస్తూ ఉండేది. దానిపేరు అరిమర్దనం. ఒకనాటి రాత్రి అది హఠాత్తుగా సంకెళ్ళు త్రెంచుకొని ఇనుపస్తంభాలను కూడ విరగ్గొట్టి బయటకు వచ్చింది. మావటి వాళ్ళందరూ హడావిడిగా ఆయుధాలు, అంకుశాలు పుచ్చుకొని వచ్చి దాన్ని బెదిరించారు. అది మరింత రెచ్చిపోయి ఘీంకారాలు చేస్తూ హస్తిశాలను కూడ కుప్పకూల్చింది. నాలుగు వైపుల నుండి కూడ బాణాలు బల్లెములు దాని మీద వచ్చి పడుతున్నాయి. అయినా మావటివాళ్ళే భయపడి పోతున్నారు. అది ఏ మాత్రం లెక్క చేయడం లేదు. కుతూహలం కలిగించే ఈ సంఘటనను విని రాజు రాజకుమారులను కూడ వెంటపెట్టుకొని బయటకు వచ్చాడు. అతడు హస్తిపోషణ కళలో కుశలుడు. మహాబలవత్తరమయిన దంతాలు కల దాని స్వైరవిహారం చూడటం వారికి అదే మొదలు. నగరవాసులంతా కూడ పనిపాటలు విడిచి పెట్టి ఈ చోద్యం చూడటానికే వీధులలోకి వచ్చారు. చాలదూరంగా నిలబడి చూస్తున్నారు.

ఇంతలో ఒక బ్రాహ్మణుడు చెరువులో స్నానం చేసి ఆ వీధి నుండి వస్తున్నాడు. ఆయన భగవద్గీత పదునారవ అధ్యాయాన్ని "అభయమ్..." అంటూ ప్రారంభించి జపించుకొంటూ వస్తున్నాడు. వీధిలోని జనులు, మావటీలు అందరూ కూడ అటువైపు వెళ్ళ వద్దని కంగారుగా చెప్పారు. కాని ఆయన ఎవరి మాట వినలేదు.

మహోన్మత్తమయిన ఆ యేనుగును చూస్తున్నా ఆయనకు ఏ భయమూ లేదు. అందుకే ఆయన మామూలుగా నడచి ఏనుగుకు ఎదురు వస్తున్నాడు. కాని ఆ యేనుగు ఘీంకారాలకు అందరికి కర్ణభేరి పగిలి పోతుందా అన్నంత భయంకరంగా ఉంది. ఆయన దానికి దగ్గరగా వచ్చాడు. తనచేతితో తొండం నిమిరాడు. అంతే. నిశ్చలబుద్ధితో, నిర్భయంగా వెళ్ళిపోయాడు. ఆ యేనుగు ఆయనను ఏమీ చేయలేదు. రాజుతోపాటు అక్కడ కళ్ళప్పగించి చూస్తూ ఉన్న అందరికి మతిపోయింది. ఏనుగు శాంతించింది. రాజు బ్రాహ్మణోత్తముని వెనుకకు పిలిపించాడు. "విప్రోత్తమా! ఈ రోజున మేమంతా ఒక అలౌకికమయిన వింతను చూచాము. ఈ మహాభయంకరమయిన, కాలసమానమయిన ఈ మదపుటేనుగును చూచి మీరు ఏ మాత్రం భయపడకపోవడమే కాక, దానిని తాకి శాంతింప జేసి మమ్ము రక్షించారు. మీలో ఏదో దివ్యశక్తి ఉన్నది. మీరు ఏ దేవతను పూజిస్తున్నారు? ఏమంత్రాన్ని జపిస్తున్నారు? ఏ సిద్ధి మీ వద్ద ఉన్నది? దయచేసి చెప్పండి." అని ప్రార్థించాడు.

'రాజా! నా వద్ద ప్రత్యేకించి ఏ దివ్యశక్తులు, అద్భుత మంత్రాలు లేవు. నేను ప్రతిరోజు నియమబద్ధంగా భగవద్గీత పదునారవ అధ్యాయం [దైవాసుర సంపద్విభాగ యోగం]లోని కొన్ని శ్లోకాలను మాత్రం జపిస్తూ ఉంటాను. దాని ప్రభావమే ఇది." అని చెప్పాడు.

ఇక ఏనుగు సంగతి వదలి పెట్టి, రాజు ఆ బ్రాహ్మణోత్తముని తన కోటలోపలి భవనంలోనికి తీసుకొని వెళ్ళాడు. ఒక శుభముహూర్తం చూచి ఒక లక్ష సువర్ణ నాణెములను ఆయనకు దక్షిణగా సమర్పించుకొని, ఆయనను తృప్తి పరచి, ఆయన వద్ద నుండి గీతామంత్ర దీక్షను పొందాడు. అప్పటి నుండి ప్రతిరోజూ "అభయం సత్త్వసంశుద్ధిః..." అంటూ పదునారవ అధ్యాయం భక్తిశ్రద్ధలతో పఠింప సాగాడు.

కొంతకాలం గడిచాక, ఏనుగు పరిస్థితి ఏమిటో చూడాలనిపించింది రాజుకు. సైనికులకు మావటి వాళ్ళకు ఏనుగును విడిచి పెట్టుమని చెప్పాడు. వారు భయపడుతూనే దానిని వదిలారు. రాజు జీవితాన్ని

తృణప్రాయంగా భావించి ఏనుగు ముందుకు వెళ్ళితాకాడు. అతనికి ఏ భయమూ కలుగలేదు. ఎంతో ప్రశాంత చిత్తుడయినాడు. రాజ్యభోగాల మీద ఆసక్తి నశించిందతనికి, ఖడ్గ బాహునకు భగవద్గీత ప్రభావం తెలిసి వచ్చింది. యముని బారి నుండి ధర్మాత్ముడు, దుర్మార్గుని కబంధ హస్తాల నుండి సజ్జనుడు బయటపడినట్లుగా రాజు భవబంధాల నుండి బయట పడాలనుకున్నాడు. తన కుమారునికి రాజ్యాభిషేకం చేసి, సమస్త భారాలను వదులుకొని, ప్రశాంతచిత్తంతో, భక్తిశ్రద్ధలతో, నిష్ఠగా భగవద్గీత పదునారవ అధ్యాయాన్ని జపిస్తూ కొంతకాలానికి శ్రీవిష్ణుధామం చేరుకొన్నాడు. "ఇది భగవద్గీత షోడశాధ్యాయ మాహాత్మ్యము" – దీనిని విష్ణుమూర్తి లక్ష్మీదేవికినీ, పరమశివుడు పార్వతీదేవికినీ వినిపించిరి.

* * *

॥ ఓం శ్రీపరమాత్మనే నమః ॥

## అథ షోడశోఽధ్యాయః - దైవాసుర సంపద్విభాగయోగః

### శ్రీభగవానువాచ

అభయం సత్త్వసంశుద్ధిః జ్ఞానయోగవ్యవస్థితిః ।
దానం దమశ్చ యజ్ఞశ్చ స్వాధ్యాయస్తప ఆర్జవమ్ ॥ 1 ॥

అహింసా సత్యమక్రోధః త్యాగః శాన్తిరపైశునమ్ ।
దయా భూతేష్వలోలుప్త్వం మార్దవం హ్రీరచాపలమ్ ॥ 2 ॥

తేజః క్షమా ధృతిః శౌచమ్ అద్రోహో నాతిమానితా ।
భవన్తి సంపదం దైవీమ్ అభిజాతస్య భారత ॥ 3 ॥

దంభో దర్పోఽభిమానశ్చ క్రోధః పారుష్యమేవ చ ।
అజ్ఞానం చాభిజాతస్య పార్థ సంపదమాసురీమ్ ॥ 4 ॥

దైవీ సంపద్విమోక్షాయ నిబంధాయాసురీ మతా ।
మా శుచః సంపదం దైవీమ్ అభిజాతోఽసి పాండవ ॥ 5 ॥

ద్వౌ భూతసర్గౌ లోకేఽస్మిన్ దైవ ఆసుర ఏవ చ ।
దైవో విస్తరశః ప్రోక్తః ఆసురం పార్థ మే శృణు ॥ 6 ॥

ప్రవృత్తిం చ నివృత్తిం చ జనా న విదురాసురాః ।
న శౌచం నాపి చాచారో న సత్యం తేషు విద్యతే ॥ 7 ॥

అసత్యమప్రతిష్ఠం తే జగదాహురనీశ్వరమ్ ।
అపరస్పరసంభూతం కిమన్యత్కామహైతుకమ్ ॥ 8 ॥

ఏతాం దృష్టిమవష్టభ్య నష్టాత్మానోఽల్పబుద్ధయః ।
ప్రభవన్త్యుగ్రకర్మాణః క్షయాయ జగతోఽహితాః ॥ 9 ॥

కామమాశ్రిత్య దుష్పూరం దంభమానమదాన్వితాః ।
మోహాద్గృహీత్వాసద్గ్రాహాన్ ప్రవర్తంతేఽశుచివ్రతాః ॥ 10 ॥

చింతామపరిమేయాం చ ప్రలయాన్తాముపాశ్రితాః ।
కామోపభోగపరమాః ఏతావదితి నిశ్చితాః ॥ 11 ॥

ఆశాపాశశతైర్బద్ధాః కామక్రోధపరాయణాః ।
ఈహన్తే కామభోగార్థమ్ అన్యాయేనార్థసంచయాన్ ॥ 12 ॥

ఇదమద్య మయా లబ్ధమ్ ఇమం ప్రాప్స్యే మనోరథమ్ ।
ఇదమస్తీదమపి మే భవిష్యతి పునర్ధనమ్ ॥ 13 ॥

అసౌ మయా హతః శత్రుః హనిష్యే చాపరానపి ।
ఈశ్వరోఽహమహం భోగీ సిద్ధోఽహం బలవాన్ సుఖీ ॥ 14 ॥

ఆఢ్యోఽభిజనవానస్మి కోఽన్యోఽస్తి సదృశో మయా ।
యక్ష్యే దాస్యామి మోదిష్య ఇత్యజ్ఞానవిమోహితాః ॥ 15 ॥

అనేకచిత్తవిభ్రాంతాః మోహజాలసమావృతాః ।
ప్రసక్తాః కామభోగేషు పతంతి నరకేఽశుచౌ ॥ 16 ॥

ఆత్మసంభావితాః స్తబ్ధా ధనమానమదాన్వితాః ।
యజంతే నామయజ్ఞైస్తే దంభేనావిధిపూర్వకమ్ ॥ 17 ॥

అహంకారం బలం దర్పం కామం క్రోధం చ సంశ్రితాః ।
మామాత్మపరదేహేషు ప్రద్విషన్తోఽభ్యసూయకాః ॥ 18 ॥

తానహం ద్విషతః క్రూరాన్ సంసారేషు నరాధమాన్ ।
క్షిపామ్యజస్రమశుభాన్ ఆసురీష్వేవ యోనిషు ॥ 19 ॥

ఆసురీం యోనిమాపన్నా మూఢా జన్మని జన్మని ।
మామప్రాప్యైవ కౌంతేయ తతో యాంత్యధమాం గతిమ్ ॥ 20 ॥

త్రివిధం నరకస్యేదం ద్వారం నాశనమాత్మనః ।
కామః క్రోధస్తథా లోభః తస్మాదేతత్త్రయం త్యజేత్ ॥ 21 ॥

ఏతైర్విముక్తః కౌంతేయ తమోద్వారైః త్రిభిర్నరః ।
ఆచరత్యాత్మనః శ్రేయః తతో యాతి పరాం గతిమ్ ॥ 22 ॥

యః శాస్త్రవిధిముత్సృజ్య వర్తతే కామకారతః ।
న స సిద్ధిమవాప్నోతి న సుఖం న పరాం గతిమ్ ॥ 23 ॥

తస్మాచ్ఛాస్త్రం ప్రమాణం తే కార్యాకార్యవ్యవస్థితౌ ।
జ్ఞాత్వా శాస్త్రవిధానోక్తం కర్మ కర్తుమిహార్హసి ॥ 24 ॥

ఓం తత్సదితి శ్రీమద్భగవద్గీతాసూపనిషత్సు
బ్రహ్మవిద్యాయాం యోగశాస్త్రే శ్రీకృష్ణార్జునసంవాదే
దైవాసురసంపద్విభాగయోగో నామ షోడశోఽధ్యాయః ॥౧౬॥

* * *

|| ఓం శ్రీపరమాత్మనే నమః ||

# శ్రీమద్భగవద్గీత-సప్తదశాధ్యాయ మాహాత్మ్యము

దేవి! ఇంతవరకు 16 అధ్యాయాల మాహాత్మ్యాలకు సంబంధించిన కథలు విన్నావు కదా! ఇప్పుడు పదునేడవ అధ్యాయం యొక్క మాహాత్మ్యాన్ని వివరిస్తాను. విను. అని మొదలు పెట్టాడు మహాదేవుడు.

పూర్వం ఖడ్గబాహుడనే రాజుండేవాడు. అతనికి సేవకుడొకడున్నాడు. వానిపేరు దుశ్శాసనుడు. వాడు చాల కపట బుద్ధి కలవాడు. ఒకసారి వాడు మాండలిక రాజకుమారులతో చాల ధనం పందెం వేసి ఒక ఏనుగు పై కెక్కాడు. అది అసలే మహా చెడ్డ ఏనుగు. అందుచేత దాని మీదెక్కి తన చిత్తం వచ్చినట్లు నడిపిస్తానని పందెం. కొంతదూరం బాగానే వెళ్ళింది. అయినా వాడు పెద్ద పెద్ద కేకలు అరుపులు పెడుతూ దాన్ని తోలసాగాడు. ఆ కేకలు విని అది క్రోధాగ్నితో కుతకుతలాడుతూ అడ్డదిడ్డంగా గంతులేసింది. పట్టు తప్పివాడు క్రింద పడ్డాడు. పడిపోయిన వానిని చూచి పెద్దగా ఘీంకరిస్తూ వచ్చి ఆ మదపుటేనుగు మహా కోపంతో వాణ్ణి దూరంగా విసిరివేసింది. వాని ప్రాణాలు అలాగే పైకి పోయి, వాని భౌతిక శరీరం మాత్రం క్రింద పడింది. కాలవశమున ఈ విధంగా మరణించిన దుశ్శాసనుడు తరువాతి జన్మలో ఏనుగై పుట్టాడు. సింహళద్వీప మహారాజు వద్దకు చేరి అక్కడ చాలకాలం గడిపింది ఆ యేనుగు.

సింహళ దేశపు రాజునకు ఖడ్గబాహునితో మంచి స్నేహం ఉంది. అందుచేత ఆ రాజు జలమార్గం ద్వారా ఆ యేనుగును ఖడ్గ బాహునకు కానుకగా పంపించాడు. ఒకరోజున రాజభవానికి ఒక మహాకవి వచ్చాడు. రాజు సంస్కృతంలో ఒక సమస్య నిచ్చి పూరించ మన్నాడు. కవి చమత్కారంగా పూర్తి చేసి వినిపించడంతో రాజు కవికి ఆ యేనుగును బహూకరించాడు. అయితే ఆ కవి వందసువర్ణ నాణాలను తీసుకొని

దానిని మాళవ నరేశ్వరునకు అమ్మివేశాడు. కొంతకాలం గడిచిన తరువాత ఆ యేనుగు జబ్బు పడింది, దాన్ని జాగ్రత్తగా పెంచుతున్నా కూడ దానికి అసాధ్యమయిన జ్వరం వచ్చి మరణమాసన్నమయింది. ఆ యేనుగు రక్షణ భారం వహించే మావటీలు, సేవకులు, రాజుగారి వద్దకు వెళ్ళి దాని పరిస్థితిని వివరించారు. 'మహారాజా! తమ యేనుగుకు చాల సుస్తి చేసింది. అది ఆహార నిద్రాదులు మానివేసింది. కారణం ఏమిటో మాకు అర్థం కావడం లేదు.' అన్నారు.

వారు చెప్పిన సమాచారాన్ని విని రాజు ఏనుగులకు వైద్యం చేసే కుశలురయిన వైద్యులను, మంత్రులను తీసుకొని జ్వర గ్రస్తమై పడియున్న ఏనుగు వద్దకు వెళ్ళారు. రాజును చూడటంతోనే జ్వరబాధనంతా మరచిపోయి, అక్కడి వారంతా ఆశ్చర్య పడేలా 'శాస్త్ర పండితుడవు, రాజనీతి సముద్రుడవు, అరివీర భయంకరుడవు, సదా విష్ణుపదధ్యాన తత్పరుడవు అయిన ఓ మహారాజా! ఈ మందు వల్ల ఏమీ ప్రయోజనం లేదు. ఈ వైద్య శిఖామణులు నా రోగం కుదుర్చలేరు. దాన జపాదుల వలన కూడ ఏమీ ప్రయోజనం ఉండదు. నా మీద నీకు దయకలిగినట్లయితే భగవద్గీత పదునేడవ అధ్యాయాన్ని [శ్రద్ధాత్రయ విభాగయోగం] చక్కగా పఠించే బ్రాహ్మణోత్తముని పిలిపించు.' అని కోరింది.

రాజు ఏనుగు కోరినట్లే చేశాడు. గీతాపఠనానంతరం ఆ బ్రాహ్మణుడు మంత్ర జలాన్ని ఏనుగుపైన చల్లాడు. అప్పుడు దుశ్శాసనుడు గజరూపం విడిచి, ముక్తి పొందాడు. అతనికొరకు ఒక దివ్య విమానం వచ్చింది. అతనికి ఇంద్రసమానమయిన తేజస్సు వచ్చింది. అలా అతడా దివ్యవిమానం అధిరోహించాడు. రాజు అతనిని చూచి 'పూర్వజన్మలో నీ వెవరవు? నీ రూపం ఏమిటి?' ఈ సందేహం తీర్చి వెళ్ళు. అని కోరాడు. రాజు కోరిక ప్రకారం కష్టజన్మ నుండి విముక్తి పొందిన దుశ్శాసనుడు ఆనందంతో తన పూర్వ వృత్తాంతాన్నంతటిని వివరించి స్వర్గధామం చేరుకొన్నాడు. అనంతరం మాళవనరేశ్వరుడు కూడ

అచంచలమయిన శ్రద్ధాభక్తులతో, నియమ నిష్ఠలతో భగవద్గీతలోని పదునేడవ అధ్యాయాన్ని జపింప సాగాడు. అనతికాలంలోనే అతనికి కూడ ముక్తిలభించింది. "ఇది భగవద్గీత సప్తమాధ్యాయ మాహాత్మ్యము" – దీనిని విష్ణుమూర్తి లక్ష్మీదేవికినీ, పరమశివుడు పార్వతీదేవికినీ వివరించారు.

* * *

॥ ఓం శ్రీపరమాత్మనే నమః ॥

## అథ సప్తదశోఽధ్యాయః - శ్రద్ధాత్రయ విభాగయోగః

అర్జున ఉవాచ

యే శాస్త్రవిధిముత్సృజ్య యజంతే శ్రద్ధయాన్వితాః ।
తేషాం నిష్ఠా తు కా కృష్ణ సత్త్వమాహో రజస్తమః ॥ 1 ॥

శ్రీభగవానువాచ

త్రివిధా భవతి శ్రద్ధా దేహినాం సా స్వభావజా ।
సాత్త్వికీ రాజసీ చైవ తామసీ చేతి తాం శృణు ॥ 2 ॥

సత్త్వానురూపా సర్వస్య శ్రద్ధా భవతి భారత ।
శ్రద్ధామయోఽయం పురుషో యో యచ్ఛ్రద్ధః స ఏవ సః ॥ 3 ॥

యజంతే సాత్త్వికా దేవాన్ యక్షరక్షాంసి రాజసాః ।
ప్రేతాన్ భూతగణాంశ్చాన్యే యజన్తే తామసా జనాః ॥ 4 ॥

అశాస్త్రవిహితం ఘోరం తప్యన్తే యే తపో జనాః ।
దంభాహంకారసంయుక్తాః కామరాగబలాన్వితాః ॥ 5 ॥

కర్శయన్తః శరీరస్థం భూతగ్రామమచేతసః ।
మాం చైవాన్తఃశరీరస్థం తాన్ విద్ధ్యాసురనిశ్చయాన్ ॥ 6 ॥

ఆహారస్త్వపి సర్వస్య త్రివిధో భవతి ప్రియః ।
యజ్ఞస్తపస్తథా దానం తేషాం భేదమిమం శృణు ॥ 7 ॥

ఆయుః సత్త్వబలారోగ్యసుఖప్రీతివివర్ధనాః ।
రస్యాః స్నిగ్ధాః స్థిరా హృద్యా ఆహారాః సాత్త్వికప్రియాః ॥ 8 ॥

కట్వమ్లలవణాత్యుష్ణతీక్ష్ణరూక్షవిదాహినః ।
ఆహారా రాజసస్యేష్టా దుఃఖశోకామయప్రదాః ॥ 9 ॥

యాతయామం గతరసం పూతి పర్యుషితం చ యత్ ।
ఉచ్ఛిష్టమపి చామేధ్యం భోజనం తామసప్రియమ్ ॥ 10 ॥

అఫలాకాంక్షిభిర్యజ్ఞో విధిదృష్టో య ఇజ్యతే ।
యష్టవ్యమేవేతి మనః సమాధాయ స సాత్త్వికః ॥ 11 ॥

అభిసంధాయ తు ఫలం దంభార్థమపి చైవ యత్ ।
ఇజ్యతే భరతశ్రేష్ఠ తం యజ్ఞం విద్ధి రాజసమ్ ॥ 12 ॥

విధిహీనమసృష్టాన్నం మంత్రహీనమదక్షిణమ్ ।
శ్రద్ధావిరహితం యజ్ఞం తామసం పరిచక్షతే ॥ 13 ॥

దేవద్విజగురుప్రాజ్ఞపూజనం శౌచమార్జవమ్ ।
బ్రహ్మచర్యమహింసా చ శారీరం తప ఉచ్యతే ॥ 14 ॥

అనుద్వేగకరం వాక్యం సత్యం ప్రియహితం చ యత్ ।
స్వాధ్యాయాభ్యసనం చైవ వాఙ్మయం తప ఉచ్యతే ॥ 15 ॥

మనఃప్రసాదః సౌమ్యత్వం మౌనమాత్మవినిగ్రహః ।
భావసంశుద్ధిరిత్యేతత్ తపో మానసముచ్యతే ॥ 16 ॥

శ్రద్ధయా పరయా తప్తం తపస్తత్త్రివిధం నరైః ।
అఫలాకాంక్షిభిర్యుక్తైః సాత్త్వికం పరిచక్షతే ॥ 17 ॥

సత్కారమానపూజార్థం తపో దంభేన చైవ యత్ ।
క్రియతే తదిహ ప్రోక్తం రాజసం చలమధ్రువమ్ ॥ 18 ॥

మూఢగ్రాహేణాత్మనో యత్పీడయా క్రియతే తపః ।
పరస్యోత్సాదనార్థం వా తత్తామసముదాహృతమ్ ॥ 19 ॥

దాతవ్యమితి యద్దానం దీయతేఽనుపకారిణే ।
దేశే కాలే చ పాత్రే చ తద్దానం సాత్త్వికం స్మృతమ్ ॥ 20 ॥

యత్తు ప్రత్యుపకారార్థం ఫలముద్దిశ్య వా పునః ।
దీయతే చ పరిక్లిష్టం తద్దానం రాజసం స్మృతమ్ ॥ 21 ॥

అదేశకాలే యద్దానమ్, అపాత్రేభ్యశ్చ దీయతే ।
అసత్కృతమవజ్ఞాతం తత్తామసముదాహృతమ్ ॥ 22 ॥

ఓం తత్సదితి నిర్దేశో బ్రహ్మణస్త్రివిధః స్మృతః ।
బ్రాహ్మణాస్తేన వేదాశ్చ యజ్ఞాశ్చ విహితాః పురా ॥ 23 ॥

తస్మాదోమిత్యుదాహృత్య యజ్ఞదానతపఃక్రియాః ।
ప్రవర్తంతే విధానోక్తాః సతతం బ్రహ్మవాదినామ్ ॥ 24 ॥

తదిత్యనభిసంధాయ ఫలం యజ్ఞతపఃక్రియాః ।
దానక్రియాశ్చ వివిధాః క్రియంతే మోక్షకాంక్షిభిః ॥ 25 ॥

సద్భావే సాధుభావే చ సదిత్యేతత్ప్రయుజ్యతే ।
ప్రశస్తే కర్మణి తథా సచ్ఛబ్దః పార్థ యుజ్యతే ॥ 26 ॥

యజ్ఞే తపసి దానే చ స్థితిః సదితి చోచ్యతే ।
కర్మ చైవ తదర్థీయం సదిత్యేవాభిధీయతే ॥ 27 ॥

అశ్రద్ధయా హుతం దత్తం తపస్తప్తం కృతం చ యత్ ।
అసదిత్యుచ్యతే పార్థ న చ తత్ప్రేత్య నో ఇహ ॥ 28 ॥

ఓం తత్సదితి శ్రీమద్భగవద్గీతాసూపనిషత్సు
బ్రహ్మవిద్యాయాం యోగశాస్త్రే శ్రీకృష్ణార్జునసంవాదే
శ్రద్ధాత్రయవిభాగయోగో నామ సప్తదశోఽధ్యాయః ॥౧౭॥

* * *

॥ ఓం శ్రీ పరమాత్మనే నమః ॥

# శ్రీమద్భగవద్గీత-అష్టాదశాధ్యాయ మాహాత్మ్యము

మహాత్మా! తాము ఇంతవరకు పదునేడవ అధ్యాయం యొక్క మాహాత్మ్యాన్ని వర్ణించారు. ఇక పదునెన్మిదవ అధ్యాయం యొక్క గొప్పతనాన్ని వర్ణించి చెప్పండి అని పార్వతి కోరగా పరమేశ్వరుడు 'గిరినందిని!' అంటూ ప్రారంభించాడు. చిన్మయానందధారలను ప్రవహింప చేసే పదునెన్మిదవ అధ్యాయం యొక్క పావన మాహాత్మ్యం విను. ఇది శాస్త్రసర్వస్వం. చెవులలో నిండిన రసాయనంతో సమానం. సంసారమనే యాతనా జాలాన్ని తుడిచివేస్తుంది. ఇది సిద్ధ పురుషులకు కూడ పరమరహస్యం. ఇందు అవిద్యను అంటే అజ్ఞానాన్ని నశింపజేసే మహత్తరమయిన శక్తి ఉంది. ఇది విష్ణుభగవానుని చేతన. సర్వశ్రేష్ఠమయిన పరమపదము కూడ. ఇంతేకాదు. ఇది వివేక-లతకు మూలం. కామక్రోధ మదాదుల వినాశకారి. ఇంద్రాది దేవతల చిత్తాలకు విశ్రాంతి మందిరం. సనక సనందనాది యోగులకు మనోరంజకం. దీనిని చదివితే చాలు యమదూతల గర్జన ఆగిపోతుంది. పార్వతీ! దీనిని మించిన రహస్యమయ ఉపదేశం మరొకటి లేదు. త్రివిధ తాపాలతోను దహించుకొని పోతున్న మానవులకు శాంతినిస్తుంది. సర్వపాపాలను నశింప జేస్తుంది. పదునెన్మిదవ అధ్యాయమగు మోక్ష సన్న్యాస యోగమునకు లోకోత్తర మాహాత్మ్యం ఉన్నది. ఈ విషయంలో ఒక పవిత్రమయిన ఉపాఖ్యానం ఉన్నది. శ్రద్ధగా విను. అది వింటేనే చాలు సమస్త పాపాలు వెంటనే తొలగిపోతాయి.

మేరుశిఖరం మీద అమరావతి అని పేరున్న ఒక రమణీయమైన నగరం. దానిని పూర్వకాలంలో విశ్వకర్మ నిర్మించారు. ఆ పట్టణంలో సమస్త దేవతలతో సేవింప బడుతూ ఇంద్రుడు శచీసమేతుడై విరాజిల్లుతున్నాడు. శచీదేవి, ఇంద్రుడు సుఖాసీనులైయుండగా ఒకనాడు విష్ణుదూతలతో సేవింపబడుతున్న ఒక మహాత్ముడచటకు వస్తున్నాడు.

క్రొత్తగా వస్తున్న ఆ వ్యక్తి యొక్క దివ్య తేజఃపుంజము యొక్క ప్రభావానికి ఇంద్రుడు సింహాసనం నుండి మండపంలోనికి ఎగిరి పడ్డాడు. ఇంద్ర సేవకులందరు ఆ వ్యక్తిని ఇంద్రునిగా చేసి, దేవలోక సామ్రాజ్య కిరీటాన్ని అలంకరించారు. దివ్య గీతాలు గానం చేస్తున్న దేవతాంగనలతోపాటు సర్వ దేవతలు ఆయనకు హారతిస్తున్నారు. ఋషులు వేదమంత్రాలు చదివి ఆశీర్వదిస్తున్నారు. గంధర్వులు లలిత స్వరాలతో మంగళ మధురమయిన గానం చేస్తున్నారు.

ఈ విధంగా క్రొత్త ఇంద్రునికి నూరు యజ్ఞాలు చేయక పోయినా, అనేక విధాల ఉత్సవాలు సేవలు చేస్తున్నారు. ఇదంతా మాజీ ఇంద్రునికి చాల ఆశ్చర్యం కలిగించింది. 'ఏమిటి? ఇతడు కనీసం బాటసారులు నడిచే ఒక్క మార్గంలోనైనా చలివేంద్రము ఏర్పాటు చేయలేదే? ఒక చెరువైన త్రవ్వించలేదే? కనీసం బాటసారులు సేదదీర్చుకొనుటకు మార్గానికి ఇరువైపుల చెట్లయిన నాటించ లేదే? కరువు కాటకాలు సంభవించినప్పుడు ఆర్తులకు కనీసం అన్నదానమైన చేయలేదే? క్షేత్రాలలో సత్రములు నిర్మించలేదు, గ్రామాలలో యజ్ఞాలేమీ నిర్వహించలేదు. మరి అటువంటి వానికి ఇంద్ర పదవి ఏమిటి? ఈ సత్కార మేమిటి?' అని ఎంతో వ్యాకులపాటు చెంది ఈ సంగతిని విష్ణుమూర్తినే అడగాలను కొని క్షీరసాగరం దగ్గరకు వెళ్ళాడు. తన పదవి హఠాత్తుగా ఊడగొట్టబడిన విధానాన్ని ఏకరువు పెట్టాడు. గగ్గోలు చేశాడు. "లక్ష్మీకాంత! నేను పూర్వం మీ తృప్తి కోసం నూరు యజ్ఞయాగాదులు నిర్వహించాను కదా! ఆ పుణ్యం వల్లనే నన్ను ఇంద్ర పదవి వరించింది. మరి ఇప్పుడు! స్వర్గంలో మరో ఇంద్రుడు నా పదవిని సొంతం చేసుకొన్నాడు. అతడెప్పుడూ ధర్మాలను కాని, యజ్ఞాలను కాని, ఆచరించినట్లు లేదు. మరి అటువంటి వానికి నా దివ్య సింహాసనం ఎలా లభించింది?" అని అడిగాడు ఇంద్రుడు.

ఇంద్రుని మాటలు ప్రశాంతంగా విని విష్ణుమూర్తి "శచీపతి! అతడు ప్రతినిత్యం భగవద్గీతలోని పదునెన్మిదవ అధ్యాయాన్ని – పూర్తిగా కాదకాదు, ఐదు శ్లోకాలు మాత్రం జపిస్తున్నాడు.* ఆ అభ్యాసం,

అదృష్టం వల్లనే అతనికి దేవసామ్రాజ్యాధిపత్యం వచ్చింది. భగవద్గీత పదునెన్మిదవ అధ్యాయం జపం, పఠనం, శ్రవణం అన్ని పుణ్యాలకు తలమానికం. అట్టి ఆశ్రయాన్ని పొందితే నీకు కూడ మరల ఇంద్ర పదవి లభిస్తుంది." అని సలహా యిచ్చాడు.

విష్ణుభగవానుని మాటలు విని ఈ ఉపాయం చాల బాగుందను కొన్నాడు మాజీ ఇంద్రుడు. బ్రాహ్మణ వేషధారియై గోదావరీతీరం చేరుకొన్నాడు. అక్కడ 'కాళికాగ్రామం' అనే ఒక పవిత్ర నగరంలో ప్రవేశించాడు. కాలుని కూడ మర్దించే శక్తిగల 'మహాకాళేశ్వరుడు' అక్కడ విరాజమానుడై ఉన్నాడు. అక్కడే ఒక పరమధార్మికుడయిన బ్రాహ్మణోత్తముడు కూడ నివసిస్తున్నాడు. ఆయన వేద వేదాంగ పారంగతుడు. మహా విద్వాంసుడు. ఆయనను చూచి ఇంద్రుడు ప్రసన్నభావంతో వెళ్ళి, ఆయన చరణాలపై శిరసు వంచి, ఆయనవల్ల భగవద్గీత పదునెన్మిదవ అధ్యాయాన్ని ఉపదేశం పొందాడు. ప్రతిదినం అభ్యసించాడు. విష్ణులోకం చేరుకొన్నాడు. ఈ అధ్యాయ ఫలితం వల్ల లభించిన విష్ణు సన్నిధి కంటే ఇంద్రాది పదవులు అల్పములైనవే అని భావించి విష్ణుధామంలోనే ఉండిపోయాడు. అందుచేత ఈ అధ్యాయం మహర్షులకు కూడ శ్రేష్ఠమయిన పరమతత్త్వం. పార్వతి! ఈ విధంగా పదునెన్మిదవ అధ్యాయం యొక్క దివ్య మాహాత్మ్య వర్ణన పరిసమాప్తమయింది. దీనిని చదివిన, విన్న మానవులు సమస్త పాపాల నుండి విముక్తులౌతారు.

దేవి! ఈ విధంగా నేను నీకు భగవద్గీత పదునెన్మిది అధ్యాయాల మాహాత్మ్యాన్ని సంపూర్ణంగా వివరించి చెప్పాను. పుణ్యాత్ములారా! దీనిని శ్రద్ధతో చదివిన, విన్న మానవులు సమస్త యజ్ఞాల ఫలాన్ని పొంది అంతమున నిశ్చయముగా విష్ణుసాయుజ్యాన్ని పొందుతారు."

అని దయామూర్తి, సర్వేశ్వరుడు, సర్వాంతర్యామి అయిన పరమే శ్వరుడు జగన్మాత పార్వతీదేవికి తెలియజేసినాడు.

* * *

"అన్తకాలేచ మామేవ స్మరన్ ముక్త్వా కలేబరమ్। యః ప్రయాతి స మద్భావం యాతి నాస్త్యత్ర సంశయః॥" [గీత 8 అధ్యా. 5 శ్లో]

"అవసాన కాలమందు నన్నే స్మరించుచు, దేహమును వీడినవాడు నాస్థితిని పొందును. ఇందుకు సందేహము లేదు."- శ్రీకృష్ణభగవానుడు. "ఇది బగవద్గీత అష్టాదశాధ్యాయ మాహాత్మ్యము" - దీనిని విష్ణుమూర్తి లక్ష్మీదేవికినీ, పరమశివుడు పార్వతీదేవికినీ వివరించారు.

* * *

॥ ఓం శ్రీపరమాత్మనే నమః ॥

## అథ అష్టాదశోఽధ్యాయః - మోక్షసన్న్యాసయోగః

అర్జున ఉవాచ

సన్న్యాసస్య మహాబాహో తత్త్వమిచ్ఛామి వేదితుమ్ ।
త్యాగస్య చ హృషీకేశ పృథక్ కేశినిషూదన ॥ 1 ॥

శ్రీభగవాన్ ఉవాచ

కామ్యానాం కర్మణాం న్యాసం సన్న్యాసం కవయో విదుః ।
సర్వకర్మఫలత్యాగం ప్రాహుస్త్యాగం విచక్షణాః ॥ 2 ॥

త్యాజ్యం దోషవదిత్యేకే కర్మ ప్రాహుర్మనీషిణః ।
యజ్ఞదానతపఃకర్మ న త్యాజ్యమితి చాపరే ॥ 3 ॥

నిశ్చయం శృణు మే తత్ర త్యాగే భరతసత్తమ ।
త్యాగో హి పురుషవ్యాఘ్ర త్రివిధః సంప్రకీర్తితః ॥ 4 ॥

యజ్ఞదానతపఃకర్మ న త్యాజ్యం కార్యమేవ తత్ ।
యజ్ఞో దానం తపశ్చైవ పావనాని మనీషిణామ్ ॥ 5 ॥

ఏతాన్యపి తు కర్మాణి సంగం త్యక్త్వా ఫలాని చ ।
కర్తవ్యానీతి మే పార్థ నిశ్చితం మతముత్తమమ్ ॥ 6 ॥

నియతస్య తు సన్న్యాసః కర్మణో నోపపద్యతే ।
మోహాత్తస్య పరిత్యాగస్తామసః పరికీర్తితః ॥ 7 ॥

దుఃఖమిత్యేవ యత్కర్మ కాయక్లేశభయాత్ త్యజేత్ ।
స కృత్వా రాజసం త్యాగం నైవ త్యాగఫలం లభేత్ ॥ 8 ॥

కార్యమిత్యేవ యత్కర్మ నియతం క్రియతేఽర్జున ।
సంగం త్యక్త్వా ఫలం చైవ స త్యాగః సాత్త్వికో మతః ॥ 9 ॥

న ద్వేష్ట్యకుశలం కర్మ కుశలే నానుషజ్జతే ।
త్యాగీ సత్త్వసమావిష్టో మేధావీ ఛిన్నసంశయః ॥ 10 ॥

న హి దేహభృతా శక్యం త్యక్తుం కర్మాణ్యశేషతః ।
యస్తు కర్మఫలత్యాగీ స త్యాగీత్యభిధీయతే ॥ 11 ॥

అనిష్టమిష్టం మిశ్రం చ త్రివిధం కర్మణః ఫలమ్ ।
భవత్యత్యాగినాం ప్రేత్య న తు సన్న్యాసినాం క్వచిత్ ॥ 12 ॥

పంచైతాని మహాబాహో కారణాని నిబోధ మే ।
సాంఖ్యే కృతాంతే ప్రోక్తాని సిద్ధయే సర్వకర్మణామ్ ॥ 13 ॥

అధిష్ఠానం తథా కర్తా కరణం చ పృథగ్విధమ్ ।
వివిధాశ్చ పృథక్ చేష్టాః దైవం చైవాత్ర పంచమమ్ ॥ 14 ॥

శరీరవాఙ్మనోభిర్యత్ కర్మ ప్రారభతే నరః ।
న్యాయ్యం వా విపరీతం వా పంచైతే తస్య హేతవః ॥ 15 ॥

తత్రైవం సతి కర్తారమ్ ఆత్మానం కేవలం తు యః ।
పశ్యత్యకృతబుద్ధిత్వాత్ న స పశ్యతి దుర్మతిః ॥ 16 ॥

యస్య నాహంకృతో భావో బుద్ధిర్యస్య న లిప్యతే ।
హత్వాపి స ఇమాన్ లోకాన్ న హంతి న నిబధ్యతే ॥ 17 ॥

జ్ఞానం జ్ఞేయం పరిజ్ఞాతా త్రివిధా కర్మచోదనా ।
కరణం కర్మ కర్తేతి త్రివిధః కర్మసంగ్రహః ॥ 18 ॥

జ్ఞానం కర్మ చ కర్తా చ త్రిధైవ గుణభేదతః ।
ప్రోచ్యతే గుణసంఖ్యానే యథావచ్ఛృణు తాన్యపి ॥ 19 ॥

సర్వభూతేషు యేనైకం భావమవ్యయమీక్షతే ।
అవిభక్తం విభక్తేషు తద్‌జ్ఞానం విద్ధి సాత్త్వికమ్ ॥ 20 ॥

పృథక్త్వేన తు యద్‌జ్ఞానం నానాభావాన్ పృథగ్విధాన్ ।
వేత్తి సర్వేషు భూతేషు తద్‌జ్ఞానం విద్ధి రాజసమ్ ॥ 21 ॥

యత్తు కృత్స్నవదేకస్మిన్ కార్యే సక్తమహైతుకమ్ ।
అతత్త్వార్థవదల్పం చ తత్తామసముదాహృతమ్ ॥ 22 ॥

నియతం సంగరహితమ్ అరాగద్వేషతః కృతమ్ ।
అఫలప్రేప్సునా కర్మ యత్తత్ సాత్త్వికముచ్యతే ॥ 23 ॥

యత్తు కామేప్సునా కర్మ సాహంకారేణ వా పునః ।
క్రియతే బహులాయాసం తద్రాజసముదాహృతమ్ ॥ 24 ॥

అనుబంధం క్షయం హింసామ్ అనపేక్ష్య చ పౌరుషమ్ ।
మోహాదారభ్యతే కర్మ యత్తత్‌తామసముచ్యతే ॥ 25 ॥

ముక్తసంగోఽనహంవాదీ ధృత్యుత్సాహసమన్వితః ।
సిద్ధ్యసిద్ధ్యోర్నిర్వికారః కర్తా సాత్త్విక ఉచ్యతే ॥ 26 ॥

రాగీ కర్మఫలప్రేప్సుః లుబ్ధో హింసాత్మకోఽశుచిః ।
హర్షశోకాన్వితః కర్తా రాజసః పరికీర్తితః ॥ 27 ॥

అయుక్తః ప్రాకృతః స్తబ్ధః శఠో నైష్కృతికోఽలసః ।
విషాదీ దీర్ఘసూత్రీ చ కర్తా తామస ఉచ్యతే ॥ 28 ॥

బుద్ధేర్భేదం ధృతేశ్చైవ గుణతస్త్రివిధం శృణు ।
ప్రోచ్యమానమశేషేణ పృథక్త్వేన ధనంజయ ॥ 29 ॥

ప్రవృత్తిం చ నివృత్తిం చ కార్యాకార్యే భయాభయే ।
బంధం మోక్షం చ యా వేత్తి బుద్ధిః సా పార్థ సాత్త్వికీ ॥ 30 ॥

యయా ధర్మమధర్మం చ కార్యం చాకార్యమేవ చ ।
అయథావత్ ప్రజానాతి బుద్ధిః సా పార్థ రాజసీ ॥ 31 ॥

అధర్మం ధర్మమితి యా మన్యతే తమసావృతా ।
సర్వార్థాన్ విపరీతాంశ్చ బుద్ధిః సా పార్థ తామసీ ॥ 32 ॥

ధృత్యా యయా ధారయతే మనఃప్రాణేంద్రియక్రియాః ।
యోగేనావ్యభిచారిణ్యా ధృతిః సా పార్థ సాత్త్వికీ ॥ 33 ॥

యయా తు ధర్మకామార్థాన్ ధృత్యా ధారయతేఽర్జున ।
ప్రసంగేన ఫలాకాంక్షీ ధృతిః సా పార్థ రాజసీ ॥ 34 ॥

యయా స్వప్నం భయం శోకం విషాదం మదమేవ చ ।
న విముంచతి దుర్మేధా ధృతిః సా పార్థ తామసీ ॥ 35 ॥

సుఖం త్విదానీం త్రివిధం శృణు మే భరతర్షభ ।
అభ్యాసాద్రమతే యత్ర దుఃఖాన్తం చ నిగచ్ఛతి ॥ 36 ॥

యత్తదగ్రే విషమివ పరిణామేఽమృతోపమమ్ ।
తత్సుఖం సాత్త్వికం ప్రోక్తమ్, ఆత్మబుద్ధిప్రసాదజమ్ ॥ 37 ॥

విషయేంద్రియసంయోగాత్ యత్తదగ్రేఽమృతోపమమ్ ।
పరిణామే విషమివ తత్సుఖం రాజసం స్మృతమ్ ॥ 38 ॥

యదగ్రే చానుబంధే చ సుఖం మోహనమాత్మనః ।
నిద్రాలస్యప్రమాదోత్థం తత్తామసముదాహృతమ్ ॥ 39 ॥

న తదస్తి పృథివ్యాం వా దివి దేవేషు వా పునః ।
సత్త్వం ప్రకృతిజైర్ముక్తం యదేభిః స్యాత్ త్రిభిర్గుణైః ॥ 40 ॥

బ్రాహ్మణక్షత్రియవిశాం శూద్రాణాం చ పరంతప ।
కర్మాణి ప్రవిభక్తాని స్వభావప్రభవైర్గుణైః ॥ 41 ॥

శమో దమస్తపః శౌచం క్షాంతిరార్జవమేవ చ ।
జ్ఞానం విజ్ఞానమాస్తిక్యం బ్రహ్మకర్మ స్వభావజమ్ ॥ 42 ॥

శౌర్యం తేజో ధృతిర్దాక్ష్యం యుద్ధే చాప్యపలాయనమ్ ।
దానమీశ్వరభావశ్చ క్షాత్రం కర్మ స్వభావజమ్ ॥ 43 ॥

కృషిగౌరక్ష్యవాణిజ్యం వైశ్యకర్మ స్వభావజమ్ ।
పరిచర్యాత్మకం కర్మ శూద్రస్యాపి స్వభావజమ్ ॥ 44 ॥

స్వే స్వే కర్మణ్యభిరతః సంసిద్ధిం లభతే నరః ।
స్వకర్మనిరతః సిద్ధిం యథా విందతి తచ్ఛృణు ॥ 45 ॥

యతః ప్రవృత్తిర్భూతానాం యేన సర్వమిదం తతమ్ ।
స్వకర్మణా తమభ్యర్చ్య సిద్ధిం విందతి మానవః ॥ 46 ॥

శ్రేయాన్స్వధర్మో విగుణః పరధర్మాత్ స్వనుష్ఠితాత్ ।
స్వభావనియతం కర్మ కుర్వన్నాప్నోతి కిల్బిషమ్ ॥ 47 ॥

సహజం కర్మ కౌంతేయ సదోషమపి న త్యజేత్ ।
సర్వారంభా హి దోషేణ ధూమేనాగ్నిరివావృతాః ॥ 48 ॥

అసక్తబుద్ధిః సర్వత్ర జితాత్మా విగతస్పృహః ।
నైష్కర్మ్యసిద్ధిం పరమాం సన్న్యాసేనాధిగచ్ఛతి ॥ 49 ॥

సిద్ధిం ప్రాప్తో యథా బ్రహ్మ తథాప్నోతి నిబోధ మే ।
సమాసేనైవ కౌంతేయ నిష్ఠా జ్ఞానస్య యా పరా ॥ 50 ॥

బుద్ధ్యా విశుద్ధయా యుక్తో ధృత్యాత్మానం నియమ్య చ ।
శబ్దాదీన్ విషయాన్ త్యక్త్వా రాగద్వేషౌ వ్యుదస్య చ ॥ 51 ॥

వివిక్తసేవీ లఘ్వాశీ యతవాక్కాయమానసః ।
ధ్యానయోగపరో నిత్యం వైరాగ్యం సముపాశ్రితః ॥ 52 ॥

అహంకారం బలం దర్పం కామం క్రోధం పరిగ్రహమ్ ।
విముచ్య నిర్మమః శాంతో బ్రహ్మభూయాయ కల్పతే ॥ 53 ॥

బ్రహ్మభూతః ప్రసన్నాత్మా న శోచతి న కాంక్షతి ।
సమః సర్వేషు భూతేషు మద్భక్తిం లభతే పరామ్ ॥ 54 ॥

భక్త్యా మామభిజానాతి యావాన్యశ్చాస్మి తత్త్వతః ।
తతో మాం తత్త్వతో జ్ఞాత్వా విశతే తదనంతరమ్ ॥ 55 ॥

సర్వకర్మాణ్యపి సదా కుర్వాణో మద్వ్యపాశ్రయః ।
మత్ప్రసాదాదవాప్నోతి శాశ్వతం పదమవ్యయమ్ ॥ 56 ॥

చేతసా సర్వకర్మాణి మయి సన్న్యస్య మత్పరః ।
బుద్ధియోగముపాశ్రిత్య మచ్చిత్తః సతతం భవ ॥ 57 ॥

మచ్చిత్తః సర్వదుర్గాణి మత్ప్రసాదాత్ తరిష్యసి ।
అథ చేత్ త్వమహంకారాత్ న శ్రోష్యసి వినంక్ష్యసి ॥ 58 ॥

యదహంకారమాశ్రిత్య న యోత్స్య ఇతి మన్యసే ।
మిథ్యైష వ్యవసాయస్తే ప్రకృతిస్త్వాం నియోక్ష్యతి ॥ 59 ॥

స్వభావజేన కౌంతేయ నిబద్ధః స్వేన కర్మణా ।
కర్తుం నేచ్ఛసి యన్మోహాత్ కరిష్యస్యవశోఽపి తత్ ॥ 60 ॥

ఈశ్వరః సర్వభూతానాం హృద్దేశేఽర్జున తిష్ఠతి ।
భ్రామయన్ సర్వభూతాని యంత్రారూఢాని మాయయా ॥ 61 ॥

తమేవ శరణం గచ్ఛ సర్వభావేన భారత ।
తత్ప్రసాదాత్పరాం శాంతిం స్థానం ప్రాప్స్యసి శాశ్వతమ్ ॥ 62 ॥

ఇతి తే జ్ఞానమాఖ్యాతం గుహ్యాద్గుహ్యతరం మయా ।
విమృశ్యైతదశేషేణ యథేచ్ఛసి తథా కురు ॥ 63 ॥

సర్వగుహ్యతమం భూయః శృణు మే పరమం వచః ।
ఇష్టోఽసి మే దృఢమితి తతో వక్ష్యామి తే హితమ్ ॥ 64 ॥

మన్మనా భవ మద్భక్తో మద్యాజీ మాం నమస్కురు ।
మామేవైష్యసి సత్యం తే ప్రతిజానే ప్రియోఽసి మే ॥ 65 ॥

సర్వధర్మాన్ పరిత్యజ్య మామేకం శరణం వ్రజ ।
అహం త్వా సర్వపాపేభ్యో మోక్షయిష్యామి మా శుచః ॥ 66 ॥

ఇదం తే నాతపస్కాయ నాభక్తాయ కదాచన ।
న చాశుశ్రూషవే వాచ్యం న చ మాం యోఽభ్యసూయతి ॥ 67 ॥

య ఇమం పరమం గుహ్యం మద్భక్తేష్వభిధాస్యతి ।
భక్తిం మయి పరాం కృత్వా మామేవైష్యత్యసంశయః ॥ 68 ॥

న చ తస్మాన్ మనుష్యేషు కశ్చిన్మే ప్రియకృత్తమః ।
భవితా న చ మే తస్మాత్ అన్యః ప్రియతరో భువి ॥ 69 ॥

అధ్యేష్యతే చ య ఇమం ధర్మ్యం సంవాదమావయోః ।
జ్ఞానయజ్ఞేన తేనాహమ్, ఇష్టః స్యామితి మే మతిః ॥ 70 ॥

శ్రద్ధావాననసూయశ్చ శృణుయాదపి యో నరః।
సోఽపి ముక్తః శుభాన్ లోకాన్ ప్రాప్నుయాత్ పుణ్యకర్మణామ్॥ 71 ॥

కచ్చిదేతచ్ఛ్రుతం పార్థ త్వయైకాగ్రేణ చేతసా ।
కచ్చిదజ్ఞానసమ్మోహః ప్రనష్టస్తే ధనంజయ ॥ 72 ॥

నష్టో మోహః స్మృతిర్లబ్ధా త్వత్ప్రసాదాన్మయాచ్యుత ।
స్థితోఽస్మి గతసందేహః కరిష్యే వచనం తవ ॥ 73 ॥

సంజయ ఉవాచ

ఇత్యహం వాసుదేవస్య పార్థస్య చ మహాత్మనః ।
సంవాదమిమమశ్రౌషమ్, అద్భుతం రోమహర్షణమ్ ॥ 74 ॥

వ్యాసప్రసాదాచ్ఛ్రుతవాన్ ఏతద్గుహ్యమహం పరమ్।
యోగం యోగేశ్వరాత్ కృష్ణాత్ సాక్షాత్ కథయతః స్వయమ్॥ 75 ॥

రాజన్ సంస్మృత్య సంస్మృత్య సంవాదమ్ ఇమమద్భుతమ్।
కేశవార్జునయోః పుణ్యం హృష్యామి చ ముహుర్ముహుః॥ 76 ॥

తచ్చ సంస్మృత్య సంస్మృత్య రూపమత్యద్భుతం హరేః ।
విస్మయో మే మహాన్ రాజన్ హృష్యామి చ పునఃపునః ॥ 77 ॥

యత్ర యోగేశ్వరః కృష్ణో యత్ర పార్థో ధనుర్ధరః ।
తత్ర శ్రీర్విజయో భూతిః ధ్రువా నీతిర్మతిర్మమ ॥ 78 ॥

ఓం తత్సదితి శ్రీమద్భగవద్గీతాసూపనిషత్సు
బ్రహ్మవిద్యాయాం యోగశాస్త్రే శ్రీకృష్ణార్జునసంవాదే
మోక్షసన్న్యాసయోగో నామ అష్టాదశోఽధ్యాయః ॥౧౮॥

* * *

# గీతా హారతి

జయ భగవద్గీతే, జయ భగవద్గీతే
హరి-హియ-కమల-విహారిణి, సుందర సుపునీతే ||జయ||

కర్మ-సుమర్మ-ప్రకాశిని కామాసక్తిహరా
తత్త్వజ్ఞాన-వికాశిని విద్యా బ్రహ్మ పరా ||జయ||

నిశ్చల-భక్తి-విధాయిని నిర్మల మలహారీ
శరణ-రహస్య-ప్రదాయిని సబ విధి సుఖకారీ ||జయ||

రాగ-ద్వేష-విదారిణి కారిణి మోద సదా
భవ-భయ-హారిణి తారిణి పరమానందప్రదా ||జయ||

ఆసుర భావ-వినాశిని నాశిని తమ-రజనీ
దైవీ సద్గుణదాయిని హరి-రసికా సజని ||జయ||

సమతా, త్యాగ సిఖావని, హరి-ముఖకీ బానీ
సకల శాస్త్రకీ స్వామిని శ్రుతియోంకీ రానీ ||జయ||

దయా-సుధా బరసావని మాతు! కృపా కీజై
హరి-పద-ప్రేమ దాన కర అపనో కర లీజై ||జయ||

* * *

# గీతా గ్రంథసారం

అధ్యాయం

1. సాంసారిక మోహంవలన మానవుడు 'నేనేమి చేయవలెను, ఏమి చేయకూడదు' అనే ద్వైవిధ్యంలోపడి కర్తవ్యచ్యుతుడౌతున్నాడు. కావున మోహము, సుఖాసక్తులకు వశుడుకారాదు.
2. శరీరము అశాశ్వతము. దానిని తెలుసుకొన్న శరీరి (ఆత్మ) శాశ్వతము. ఈ విషయానికి ప్రాధాన్యమిచ్చి కర్తవ్యపాలన చేయాలి. ఈ రెండింటిలో ఏ ఉపాయాన్ని గురించి క్షుణ్ణంగా తెలుసుకొన్నా చింతలు, శోకాలు తొలగిపోవును.
3. నిష్కామపూర్వకముగా, ఇతరులమేలుకొఱకే, స్వకార్యతత్పరతతో వ్యవహరించడంవల్ల శుభం చేకూరును.
4. కర్మబంధాలనుండి విడివడుటకు రెండు మార్గాలున్నవి. 1. కర్మతత్త్వమును గ్రహించి, నిఃస్వార్థభావంతో కర్మల నాచరించడం, 2. తత్త్వజ్ఞానాన్ని అనుభవంలోనికి తెచ్చుకోవడం.
5. మానవుడు అనుకూల పరిస్థితుల్లోనూ ప్రతికూల పరిస్థితుల్లోనూ సుఖదుఃఖాలను లెక్క చేయరాదు. వీని అనుభవంవల్ల మానవుడు జగత్తులో ఉన్నత స్థానానికి చేరనూలేడు, పరమానందాన్ని అనుభవించనూలేడు.
6. ఏదో ఒక సాధనచేత మానవుడు తన అంతఃకరణంలో సమత్వాన్ని సాధించాలి. సమభావంలేని మానవుడు ఎప్పటికినీ నిర్వికల్పుడు కాలేడు.
7. "వాసుదేవః సర్వమ్" - సమస్తమూ భగవంతుడే, ఈ భావనమే పరమ సాధనం.
8. మానవుడు తన అంత్యకాలంలో ఏమి చింతిస్తూ ఉంటాడో తదనుసారమే జీవుని గతి ఉంటుంది. అందుచేత అతడు నిత్యం భగవన్నామ స్మరణచేస్తూ తన కర్తవ్యాన్ని పాటించాలి. దానివలన అంత్యకాలంలో అతనికి భగవంతుని స్మృతి కలుగును.

9. వారి వారి వర్ణాశ్రమ దేశభాషా సంప్రదాయాలు వేరైనప్పటికి మానవులంతా భగవత్ప్రాప్తికి అర్హులే.
10. జగత్తులో నీకు ఎక్కడ విలక్షణత, వైశిష్ట్యము, సౌందర్యము, మహత్త్వము, విద్వత్తు, శక్తి సామర్థ్యాలు మొదలయినవి కనబడతాయో, అక్కడ వానిని భగవంతునివిగానే భావించి, భగవచ్చింతన చేస్తూ ఉండాలి.
11. జగత్తునంతటిని భగవంతుని స్వరూపముగానే భావించినట్లైతే ప్రతి ఒక్క మానవుడు భగవంతుని విరాట్ స్వరూపాన్ని దర్శించగలుగుతాడు.
12. శరీరేంద్రియ మనోబుద్ధులతో సహా తనను తాను భగవంతునకు అర్పించుకొను భక్తుడు, భగవంతునకు ఇష్టుడు.
13. ప్రపంచములో తెలుసుకొనదగినది ఒక్క పరమాత్మ తత్త్వమే. అది తెలిసిన తరువాత పరమపదము లభిస్తుంది.
14. సంసార బంధాలనుండి బయటపడుటకు సత్త్వరజస్తమోగుణాలకు అతీతుడై ఉండాలి. అనన్యభక్తి దీనికి ముఖ్యోపాయము.
15. ఈ జగత్తునకు మూలాధారం అత్యంతశ్రేష్ఠుడు పరమపురుషుడు పరమాత్మ ఒక్కడే. ఇది తెలుసుకొని అనన్యభావంతో పరమాత్మను భజించాలి.
16. దుర్గుణదురాచారాలవల్లనే మానవుడు 84 లక్షల జీవరాసులలో పడి నరకయాతనలనుభవిస్తున్నాడు, దుఃఖిస్తున్నాడు. అందుచేత జనన మరణ చక్రాన్ని ఛేదించుటకు దుర్గుణదురాచారాలను త్యజించుట అత్యంతావశ్యకము.
17. మానవుడు శ్రద్ధతో ఏ శుభకార్యమైనా భగవన్నామోచ్చారణతోనే ప్రారంభించాలి.
18. సమస్త గ్రంథాలసారమే వేదం. వేదాలసారం ఉపనిషత్తులు. ఉపనిషత్తుల సారం గీత. గీతాసారం భగవంతుని శరణాగతి. అనన్యభావంతో భగవంతుని శరణుపొందిన వానిని సమస్తపాపాలనుండి రక్షించి భగవంతుడు ముక్తిని ప్రసాదిస్తాడు.

# కృష్ణాష్టకమ్

వసుదేవసుతం దేవం కంసచాణూరమర్దనమ్,
దేవకీపరమానందం కృష్ణం వందే జగద్గురుమ్. 1

అతసీపుష్పసంకాశం, హారనూపురశోభితమ్,
రత్నకంకణకేయూరం, కృష్ణం వందే జగద్గురుమ్. 2

కుటిలాలకసంయుక్తం, పూర్ణచంద్రనిభాననమ్,
విలసత్కుండలధరం, కృష్ణం వందే జగద్గురుమ్. 3

మందారగంధసంయుక్తం, చారుహాసం చతుర్భుజమ్,
బర్హిపింఛావచూడాంగం, కృష్ణం వందే జగద్గురుమ్. 4

ఉత్ఫుల్లపద్మపత్రాక్షం, నీలజీమూతసన్నిభమ్,
యాదవానాం శిరోరత్నం, కృష్ణం వందే జగద్గురుమ్. 5

రుక్మిణీకేళిసంయుక్తం, పీతాంబరసుశోభితమ్,
అవాప్తతులసీగంధం, కృష్ణం వందే జగద్గురుమ్. 6

గోపికానాం కుచద్వంద్వకుంకుమాంకితవక్షసమ్,
శ్రీనికేతం మహేష్వాసం, కృష్ణం వందే జగద్గురుమ్. 7

శ్రీవత్సాంకం మహోరస్కం వనమాలావిరాజితమ్,
శంఖచక్రధరం దేవం, కృష్ణం వందే జగద్గురుమ్. 8

కృష్ణాష్టకమిదం పుణ్యం ప్రాతరుత్థాయ యః పఠేత్,
కోటిజన్మకృతం పాపం, స్మరణేన వినశ్యతి.

ఇతి శ్రీ కృష్ణాష్టకం సంపూర్ణమ్

* * *